విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం, 17 అక్టోబర్ 2025 | 8 పేజీలు

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: జడ్పీ సీఈవో

విశాలాంధ్ర-రామాపురం: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జడ్పీ సీఈఓ ఓబులమ్మ అన్నారు. మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ సూర్య నారాయణపురంలో గురువారం శుభ్రత పరిశుభ్రంపై డోర్ టు డోర్ తిరిగి ప్రజలకు పారిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో గ్రామాలలో అంటువ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు. గ్రామానికి సంబంధించిన తడి పొడి చెత్తను వేరుగా అంబాసిడర్లకు ఇవ్వాలని మహిళలకు తెలియజేశారు. తడి పొడి చెత్త అంబాసిడర్లు ఇచ్చుట కు ప్రజలకు అవగాహన కల్పించేందుకు కమ్యూనిటీ పర్సన్‌తో మాట్లాడి ప్రతిరోజు 50ఇండ్లు సందర్శించి తడి

చెత్తను పొడి చెత్తను వేరు చేయవలసిందిగా గ్రీన్ అంబాసిడర్ల లకు ఇచ్చేలా అవగాహన కల్పించాలని ఆమె పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ..మిగతా 2లో

జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలందరికీ లబ్ధి

విశాలాంధ్ర-రాయచోటి: వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం రాయచోటి పట్టణంలోని శివాలయం సర్కిల్ నుండి నేతాజీ సర్కిల్ (బంగ్లా) వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, జిల్లా అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలు పాల్గొన్నా యి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ర్యాలీ భాగంగా ప్రజలందరికీ జీఎస్టీ 2.0 వల్ల కలిగే లబ్ధి గురించి అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ఒక దేశం ఒక పన్ను అనే సిద్ధాంతంతో కేంద్ర ప్రభుత్వం 2017లో జీఎస్టీని ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు అమలులోకి వస్తున్న జీఎస్టీ 2.0 దేశంలోని అతిపెద్ద ఆర్థిక సంస్కరణలలో ఒకటని తెలిపారు. దీని ద్వారా 99 శాతం వస్తువులపై పన్ను రేట్లు తగ్గి ప్రజలకు లాభం చేకూరుతుందని వివరించారు. గతంలో 18% లేదా 12% జీఎస్టీ ఉన్న వస్తువులకు ఇప్పుడు 5% లేదా 0% జీఎస్టీ అమలవుతుందని పేర్కొన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంవత్సరానికి సుమారు రూ.8,000 కోట్లు ఆదాయం తగ్గినప్పటికీ, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ సంస్కరణకు అంగీకారం తెలిపిందని అన్నారు. ..మిగతా 2లో

బంగారం.. ఎందాకా ఈ పయనం!

- 24క్యారెట్ల 10గ్రాములు రూ.1,31,410..
- 22క్యారెట్ల ధర రూ.1,21,690..
- వెండి కిలో రూ.1.86లక్షలు..
- కొనుగోలుదారులు లేక దుకాణాలు వెలవెల..
- ధన త్రయోదశిపై ప్రభావం..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: పసుపు వర్ణంలో దగదగా మెరిసిపోయే బంగారాన్ని ఇష్టపడని వారు ఎవరు ఉంటారు. కానీ దాని ధర వింటేనే షాక్ కొట్టి నంత పని అవుతోంది. పసిడి ధర రోజు రోజుకు అమాంతం పెరుగుతూ సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు అందనిస్థాయికి వెళుతుండడంతో ముఖ్యంగా ఆయా కుటుంబాల్లో పెళ్లీడుకొచ్చిన ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. 2025లో బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళు తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 50 శాతానికి పైగానే ధరలు పెరిగాయి. 2022 తో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ఈనెల 18 న ధన త్రయోదశి వస్తుంది. ఆరోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని మెజారిటీ ప్రజల విశ్వాసం. అయితే మార్కెట్లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా.. అప్పటికి వీటి ధరలు మరింత పెరగవచ్చు నన్న అంచనాలైతే ఉన్నాయి. గురువారం వీటి ధరలను పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ 1,31,410 గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ 1,21,690 వద్ద కొనసాగింది. మరోవైపు బుధవారం రూ 1.82 లక్షలు పలికిన కిలో వెండి గురువారం రూ 1.86 లక్షలకు చేరుకోవడం గమనార్హం. ఇలాంటి నేపథ్యంలో బంగారం, వెండిని కొనుగోలు చేయలేక సామాన్య, మధ్యతరగతి వినియోగదారులు దిక్కుతోచని స్థితిని ఎదుర్కొంటుండగా, విక్రయాలు తగ్గిపోయి.. నగల వ్యాపారులు లబోదిబోమంటున్న తీరు పరిస్థితికి అద్దం పడుతోంది. పసిడి పురంగా పేరు గడించిన ప్రొద్దుటూరు తో పాటు పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్లలోని బంగారం దుకాణాలు కొనుగోలుదారులు లేక వెలవెలబోతున్నాయి. అంతర్జాతీయ సమీకరణలే బంగారం ధర పెరగడానికి ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. కోవిడ్..19 తర్వాత ధర పెరగడం మొదలైంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో ఈ పెరుగుదల వేగం పుంజుకుంది. ప్రపంచం లోని అనేక దేశాల మధ్య యుద్ధ వాతావరణం ఏర్పడడంతో అశాంతి నెలకొని అంతర్జాతీయంగా ఆర్థిక వ్యవస్థల మందగమనం కొనసాగు తోందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ సమయంలో పేద కుటుంబాల్లో తమ ఆడపిల్లల వివాహాలు నిలిచిపోతాయేమో నన్న బెంగ చాలామందిలో కనిపిస్తోంది. బంగారం.. ఎందాకా ఈ పయనం అంటూ సామాన్యులు నిట్టూరుస్తున్నారు.

అవినీతి జబ్బుకు ట్రీట్మెంట్ షురూ!

- విశాలాంధ్ర కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు
- ప్రమోషన్ సీనియారిటీ లిస్ట్ విడుదల చేయాలని ఆదేశం
- ఆనందం వ్యక్తం చేసిన ఉద్యోగులు

విశాలాంధ్ర-కడప: ఉమ్మడి రాయలసీమ ప్రాంతీయ వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వేళ్ళూనిన అవినీతిపై పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రతి ఫైలుకు పైసలివ్వాల్సిందేనన్న విమర్శలు హద్దులు దాటాయి. అవినీతికి కాదేదీ అనర్హం అన్నచందంగా ఆ కార్యాలయంలో ఉన్నతశ్రేణి అధికారులపై పలు అవినీతి ఆరోపణలు జోరందుకున్నాయి. అటు కార్యాలయంలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది ప్రమోషన్‌లకూ లక్ష మేరా డిమాండ్ చేసినట్లు సమాచారం. ఆరోపణలు వెల్లువెత్తుతున్న వేళ విశాలాంధ్రలో వరుస కథనాలు వెలువడ్డాయి. గురువారం 'ఆరోగ్యశాఖలో అవినీతి జబ్బు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జోన్-4 పరిధిలోని మల్టీ పర్పస్ హెల్త్ సూపర్వైజర్ ఫిమేల్ వారి సీనియార్టీ లిస్టు విడుదల చేయాలని ఆదేశించారు. తక్షణమే స్పందించిన కడప రీజినల్ అధికారులు జోన్-4 సీనియారిటీ లిస్టను విడుదల చేశారు. చాలా కాలం నుంచి ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందిపై కథనాన్ని ప్రచురించి ప్రభుత్వ యంత్రాగాన్ని మేల్కొలిపినందుకు విశాలాంధ్ర యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అలాగే పదోన్నతులప్పుడు కానీ ఉద్యోగుల నుండి లంచాలు తీసుకోకుండా ప్రమోషన్ ఇవ్వాలని పలువురు యూనియన్ నేతలు మహిళా ఉద్యోగులు కోరుకుంటున్నారు.

నివాస ప్రాంతాల మధ్య టపాసుల కేంద్రాలు

- ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు - కలెక్టర్ ఉత్తర్వులు బేఖాతరు - అధికారులు నిబంధనల ఉల్లంఘన

విశాలాంధ్ర-చెన్నూరు: జనావాసాల మధ్య టపాసు విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తే ఎలా అని అక్కడి ప్రజలు వాపోతున్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరు అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఈనెల 20న దీపావళి పర్వదినసందర్భంగా మండల కేంద్రమైన చెన్నూరులో టపాసుల దుకాణాల ఏర్పాటు అనుమతులలో అధికారులు నిబంధనలకు నీళ్లు వదిలారు. ఇటీవల జరిగిన మండల స్థాయి అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ టపాసుల దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, జనసంచారం రద్దీగా ఉన్న ప్రాంతాలు, నివాసాల నడుమ, ప్రభుత్వ కార్యాలయాలు దగ్గర కాకుండా ప్రమాదాలకు తావు లేకుండా నిర్మానుష్య ప్రదేశాలను గుర్తించి అనుమతులు ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయితే మండల అధికారులు కలెక్టర్ ఉత్తర్వులు బేఖాతరు చేస్తూ చెన్నూరు ప్రధాన రహదారికి అనుకొని చుట్టూ నివాస గృహాలు, పది మీటర్ల దూరంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, అపార్ట్మెంట్, వాణిజ్య సముదాయాలు, నిత్యం రద్దీగా ఉన్న ప్రదేశంలో అనుమతులు ఇవ్వడంపై విమర్శలు తలెత్తుతున్నాయి. జరగరాని ప్రమాదం జరుగుతే ప్రాణ నష్టం తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . టపాసు దుకాణాలు ఏర్పాటుచేసిన క్షణం నుండి మూడు రోజులపాటు భయం గుప్పెట్లో బతకాల్సిన పరిస్థితి వస్తుందని నివాస ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రజల ప్రాణాల కన్నా ధనార్జన అధికారులకు ముఖ్యమైందని పలువురు పెదవి విరస్తున్నారు . ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రమాదాలకు తావు లేని ప్రాంతాలను గుర్తించి టపాసుల దుకాణాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై తహసిల్దార్ సరస్వతిని వివరణ కోరగా గత ఏడాది అదే ప్రాంతంలో అనుమతులు ఇచ్చామని ఈ ఏడాది కూడా ఆ ప్రాంతంలోనే అనుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

క్లుప్తంగా

నివాళులర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి శ్రీనివాసులు ఆచారి సతీమణి రామలక్షుమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రామలక్షుమ్మ పార్థీవ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట భూమన శంకర్ రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్రెడ్డి, హస్తవరం సుబ్బరామిరెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి,గంగిరెడ్డి, దేరంగుల శివయ్య, మహబూబ్ బాషా, ఎలుమలై, ఎముక దుర్గయ్య, మధురాజు, సుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసిపై అవగాహన

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామచంద్ర రెడ్డి తోట్లపల్లి గ్రామ సచివాలయంను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్డబ్ల్యూపిసి సెంటర్ను పరిశీలించారు. అనంతరం పాపిరెడ్డిపల్లె, కొత్తపల్లె, నర్సిరెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుతం కొనసాగుతున్న ఈకేవైసిలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీలకు జాబ్,కార్డు పై అవగాహనను కల్పించారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, పంచాయతీ రాజ్ ఏఈ మురళిదర్ రెడ్డి,ఉపాధిహామీ ఏపీఓ హరికృష్ణ,ఈసీ జగన్, పంచాయతీ కార్యదర్శి దస్తగిరితో సహా గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే టోర్నమెంట్ విజయవంతం

విశాలాంధ్ర-నందలూరు: యంగ్ మెన్స్ క్యారమ్స్ అసోసియేషన్ సభ్యులు సమిష్టి కృషివలనే దక్షిణ భారతస్థాయి క్యారమ్స్ టోర్నమెంట్ విజయవంతం అయిందని టోర్నమెంట్ నిర్వాహకులు ఆర్ముగం విశ్వనాథ్, బి ఎన్ శంకర్ లు పేర్కొన్నారు. గురువారం రాత్రి స్థానిక రైల్వే కళాక్షేత్రంలో టోర్నమెంట్ విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో సీనియర్ ఆటగాడు గురు ప్రసాద్ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టోర్నమెంట్ నిర్వహణకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఖాజా హుస్సేన్, వీర, పల్లె గ్రీస్మంత్ రెడ్డి, ముమ్మడిశెట్టి సుధాకర్, నాగభూషణం, జంగం శెట్టి హరిప్రసాద్, రామకృష్ణ,నారాయణ పాల్గొన్నారు.

బంధువులు రాకపోయినా..

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్లో గుర్తు తెలియని వ్యక్తి రైల్ ప్రమాదంలో మరణించగా మూడు రోజులు అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరూ రాకపోవడంతో పోలీస్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం సాయంత్రం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మెన్ మోరే లక్ష్మణ్రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, అహమ్మద్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, ఈశ్వర్, వర్ధన్ రెడ్డి, కృపఅగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు మైఖేల్ బాబు, సుమన్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అమ్మశరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 91822 44150 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు.

సీపీఆర్పై అవగాహణ కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందు గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సీపీఆర్పై అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా డాక్టర్ కాల్వ నాగేంద్ర పాల్గొని సీపీఆర్పై అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మన చుట్టూ పరిసర ప్రాంతాల్లో, మన ఇంట్లో ఆకస్మాత్తుగా ఎవరైనా వ్యక్తి కింద పడిపోతే ఆ వ్యక్తిపై సీపీఆర్ పద్ధతి ద్వారా ఆగిపోయిన గుండెను మళ్లీ స్పందించేలా చేసే విధానాన్ని గురించి వివరించి, ఎలా చేయాలని అని విధ్యార్ధిని, విధ్యార్ధులకు ప్రాక్టీస్ చేయించారు. కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ మాట్లాడుతూ విధ్యార్ధిని, విధ్యార్ధులకు ప్రస్తుత పరిస్థితులలో ఆకస్మాత్తుగా జరుగుతున్న మరణాలను గురించి, గుండెపోటు ద్వారా

మరణిస్తున్నటువంటి వ్యక్తులు ఎక్కువగా ఉన్నారు కావున ఆ సమయంలో మనం అక్కడ ఉంటే సీపీఆర్ ద్వారా వారిని కాపాడిన వాళ్లం అవుతాము అని కాబట్టి దానిని గురించి తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శారద భవాణి, కోఆర్డినేటర్ పర్లపాడు గౌరీశంకర్, డైరెక్టర్ పృధ్వీనారాయణ, కళాశాల అధ్యాపక బృందం, విధ్యార్ధిని, విధ్యార్ధులు పాల్గొన్నారు.

నేడు జాబ్మేళా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందు గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నందు నేడు జాబ్మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్మేళా నందు 10వ తరగతి అర్హత నుండి డిగ్రీ మరియు బీటెక్, ఐటిఐ, డిప్లమో చదివినటువంటి విధ్యార్ధిని, విద్యార్ధులకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పాల్గొనదలచిన వారు రెస్యూమ్ తెచ్చుకోవాలని, ఇందులో గ్రీన్టెక్, హెటీరో డ్రగ్స్, రెడ్డీస్ ఫౌండేషన్, అపోలో ఫార్మసీ, ముత్తూట్ ఫైనాన్స్, జాన్డీర్, ఎస్బీఐ కార్డ్స్ ఇలా మొత్తం 20కంపెనీలు పాల్గొంటాయని అన్నారు. కావున ఈ అవకాశాన్ని జిల్లా పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి వారందరూ వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 63012 25355 అనే నంబర్కు సంప్రదించాలని అన్నారు.

3వ రోజు కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నాడు పట్టణంలోని శివాలయం సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన శిబిరంలో 3వ రోజు యువజన విభాగం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రొద్దుటూరు యువజన విభాగం అధ్యక్షులు ద్వార్శల గురునాధ్ రెడ్డి, కడప జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు మోడెమ్ సందీప్, సోషల్ మీడియా విభాగం కడప జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మద్దు సురేష్, బాలాజి, నివాస్తో ఆపటు పలువురు యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.

పదవి బాధ్యతలు చేపట్టిన పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్

విశాలాంధ్ర-సిద్ధవటం: గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ తెలిపారు. పోరుమామిళ్ల, మండలం లోని తిమ్మారెడ్డి గ్రామ పంచాయతీ సెక్రెటరీ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ బదిలీపై మండలంలోనిమాచుపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీగా గురువారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలు సమస్యలు తలెత్తకుండా గ్రామ సర్పంచ్ మల్లు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిష్కారం చేస్తామని గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని పర్యావరణాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి మల్లు విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: జడ్పీ సీఈవో

మొదటి పేజీ తరువాయి

అదేవిధంగా ఎన్ని ఇండ్లకు వెళ్ళింది తెలియజేసే రికార్డులు కూడా సిఆర్పి లు నిర్వహించాలన్నారు. సూపర్ జిఎస్టి .సూపర్ సేవింగ్స్ పోగ్రామ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. బాత్రూం నీళ్లు వీధుల్లోకి వదిలే వాళ్లతో మాట్లాడి సోక్ పిట్ లు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవోకు ఆదేశించారు. సచివాలయం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసుకొని పరిశుభ్రతపై సమస్యలను పరిష్కరించేదుకు సచివాలయం సిబ్బందిని హ్యాబి టేషన్ వారిగా ఏర్పాటు చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె తెలిపారు. వీధుల్లో ఎక్కడ చెత్త దిబ్బలు. పెద దిబ్బలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సచివాలయం సిబ్బందికి సూచించారు. అంబాసిడర్ల వేతనాలు చెల్లించేందుకు 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు పెట్టాలని ఆమె పంచాయతీ కార్యదర్శి నాగమణికి ఆదేశించారు .బోరు పాయింట్ల దగ్గర రీఛార్జ్ పాయింట్లు పెట్టాలని ఆమె అన్నారు. అనంతరం గ్రామానికి సంబంధించిన చెత్త నుండి సంపద కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా పంచాయతీ కార్యదర్శి నాగమణి సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్డు నందు చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాల నందు కరస్పాండెంట్ గౌతమరెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై గొప్ప అవగాహనా సదస్సును గురువారం రోజు నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిధిగా విచ్చేసిన పట్టణ సి.ఐ లింగప్ప విద్యార్థినీ విద్యారుల నుద్దేశించి ప్రసంగిస్తూ లు నేరగాళ్ళు తెలియని కాల్స్, సందేశాలద్వారా వ్యక్తులను బెదిరించడం, సోషియల్ మీడియాలో నకిత్ వెబ్ సైట్లను ఉపయోగించి అను సరించడం, బెదిరించడం, నకితి ఉద్యోగ అవకాశాలు కల్పించి జ నాలను దోచుకోవడం, వ్యక్తి గత డేటాను సేకరించుకోని ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేయడం వంటి పలురకాలైన సైబర్ నేరాలకు పాల్పడుతుంటారని తెలుపుతూ ప్రతిఒక్కరు 1930 అనే ఆన్లైన్ సహాయ నంబరును ప్రయోగించుకొని ఇలాంటి నేరాలనుండి బయట పడవచ్చున్నారు. కార్యక్రమంతో విద్యార్థినీ విద్యార్థులతో పాటు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.ఈశ్వరయ్య, యన్.యస్.యస్ అధికారి నరసింహులు, మహిళ పోలీస్ కళ్యాణి అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలందరికీ లబ్ధి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం జీఎస్టీ రేట్లు తగ్గించాయని, ప్రజలందరూ తగ్గిన పన్ను రేట్లను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిఓ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ జి. రవి, అసిస్టెంట్ కమిషనర్ ఎస్.సౌమ్య, వివిధ కంపెనీల ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు కచ్చితంగా పాటించాలి: ఎస్సై

విశాలాంధ్ర-సిద్దవటం: దీపావళి పండగ ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని బాణాసంచా దుకాణదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని మండల ఎస్ ఐ మహమ్మద్ రఫీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయించే దుకాణదారులు ప్రభుత్వం విధించిన నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని ప్రతి వ్యాపారస్తుడు తాసిల్దార్, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారుల అనుమతులతో పాటు అవసరమైన లైసెన్సు తప్పనిసరిగా పొందాలని సూచించారు నిర్మానుష ప్రాంతాలలో మాత్రమే టపాసుల దుకాణాలు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కాకుండా గ్రామానికి దూరంగా ఉన్న నిర్మానుష ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని ప్రజల భద్రత దృశ్య ఇది అత్యంత ముఖ్యమని ప్రతి దుకాణంలో నీరు, ఇసుక, అగ్గిమాపక సౌకర్యాలు అందుబాటులో ఉండాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా బాణాసంచా విక్రయిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పటాసులు సూచించిన రేట్లు కంటే అధిక రేట్లకు అమ్మకాలు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణతో పేద విధ్యార్ధులకు ఉన్నత విద్య దూరం



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కూటమి ప్రభుత్వం మెడికల్ కాళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే పేద, మధ్య తరగతి పిల్లలకు ఉన్నత విద్య దూరం అవుతుందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు ప్రొద్దుటూరు రూరల్ మండలానికి సంబంధించి కొత్తపల్లె, సోములవారి పల్లె, దొరసాని పల్లె, గోపవరం, మేజర్ పంచాయతీ నాయకులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నియోజికవర్గానికి నూతనంగా నియమింపబడ్డ పార్టీ పరిశీలకులు పూల శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా రాచమల్లు మాటాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ డబ్బుతో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్యాదవ్, మండల కన్వీనర్ మార్తల ఓబుళ్రెడ్డి, వైసీపీ కడప జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలాదారులకు అన్నదానం

విశాలాంధ్ర-సుండుపల్లె: అయ్యప్ప, గోవింద మాలాదారులకు ప్రతిరోజు మధ్యాహ్నం మండల కేంద్రంలోని విరుపాక్ష చెన్నకేశవ శివాలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గురువారం తిరుమల మండుల షాపు నిర్వాహకులు రమేష్ కుటుంబ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు హరికృష్ణ, ధనుంజయ రెడ్డి, వెంకట్ నాగులు, రెడ్డప్ప నాయుడు, భగీరథరెడ్డి, రాజా, రెడ్డయ్య రాజు, చంద్రమౌళిలు పాల్గొన్నారు.

ఆహార ఉత్పత్తులలో ఆధునిక మార్గాలను అన్వేషించాలి

- వరల్డ్ ఫుడ్ డే కార్యక్రమంలో వైవియు విసి

విశాలాంధ్ర-కడప వైవీయూ: ఆహార ఉత్పత్తులలో ఆధునిక మార్గాలను అన్వేషించాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయంలోని ఫుడ్ టెక్నాలజీ శాఖ విభాగాధిపతి ప్రొఫెసర్ రియాజున్నీసా ఆధ్వర్యంలో " వరల్డ్ ఫుడ్ డే" ఉత్సవాలను గురువారం సైన్స్ బ్లాక్ లోని సెమినార్ హాల్లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ ఆహార పదార్థాల వృధాను పూర్తిగా అరికట్టాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఆహార భద్రత పట్ల ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. న్యూ బెర్గ్ ఆనంద్ అకాడమీ ఆఫ్ లేబరేటరీ మెడిసిన్ ప్రైవేట్ లిమిటెడ్ డీన్ ప్రొఫెసర్ కేవీఎస్ చిదంబర మూర్తి మాట్లాడుతూ ప్రాథమిక ఆహార అవసరాలు, సరైన పోషకాహారముతో మెడికల్‌ను దూరంగా ఉంచడం, ఆహార దినోత్సవం సందర్భంగా యువత లక్ష్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రిజిస్ట్రార్ ప్రొ. పి.పద్మ, స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ ప్రొ. ఎ.జి. దాము సైన్స్, టెక్నాలజీ, ఆహార స్థిరత్వం గురించి మాట్లాడారు. ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి ప్రొ.కె.రియాజున్నీసా మాట్లాడుతూ సమతుల్య పోషకాహారం, స్థిరమైన ఆహార సాధన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫుడ్ టెక్నాలజీ శాఖ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంప్రదాయ, పోషకాహారపు వంటకాలను ప్రదర్శించారు. ఆహార ప్రదర్శన, ఆహార వ్యర్థాన్ని తగ్గించే చైతన్య ర్యాలీ, సుస్థిరాహార అలవాట్లను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూస్ రీల్

ల్యాబ్‌లలో సూపర్ జిఎస్టీ అమలు చేయాలి

విశాలాంధ్ర-సుండుపల్లె: కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ల్యాబ్‌లలో సూపర్ జిఎస్టీని అమలు చేయాలని హెల్త్ సూపర్వైజర్ సదాశివరెడ్డి, ఏఎన్ఎంలు నీలిమ, అంజనమ్మ, ఆశలు శశికళలు ర్యాలీ నిర్వహించారు. గురువారం మండల కేంద్రమైన సుండుపల్లెలోని తిరుమల, రియా,మురళి ల్యాబ్‌లలో సూపర్ జిఎస్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గతంలో అమల్లో ఉన్న జిఎస్టీతో పోలిస్తే సూపర్ జిఎస్టీ విధానం మార్పులను వివరించారు. ల్యాబ్‌లకు వచ్చే ప్రజలకు కూడా దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరు కేజీబీవీ పాఠశాలలో ప్రపంచ చేతుల పరిశుభ్రతా దినోత్సవం నిర్వహించబడింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ కార్యాలయం మేనేజర్ పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ భోజనానికి ముందు, మలవిసర్జన వెళ్లి వచ్చిన తర్వాత, ఆటలు ఆడిన తరువాత చేతులు పరిశుభ్రం చేసుకోవాలని, తద్వారా మనకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు దరిచేరవని, హ్యాండ్ వాష్ చేసుకునే ఏడు రకాల పద్ధతులను విద్యార్థుల చేత చేసి చెపించారు. ఈ సంవత్సరం నేనే మార్పు అనే థీమ్ ద్వారా మనం సంకల్పం వ్యక్తం చేసి పరిశుభ్రత అవగాహనను పెంచే బాధ్యత స్వీకరించాలని ఆయన తెలిపారు. పాఠశాల సిబ్బంది, సార్ట్స్ ఎన్జీఓ రీజినల్ ప్రోగ్రాం ఆఫీసర్ విష్ణు వర్ధన్, వాలంటీర్ ఉపేంద్ర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలం మడితాడు గ్రామంలో గురువారం బీజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశంకు రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణల ఉత్సవ్ కార్యక్రమం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ కర్నూలుకు రావడం గర్వకారణం గా ఉంది. భారతదేశం 2047 నాటికి వికసిత భారత లక్ష్యంగా ముందుకు వెళ్తుంది. భారత ఆత్మనిర్భర భారత్‌లో భాగంగా పలు ప్రాజెక్టులను, ఏఐలను ఆంధ్రప్రదేశ్ ముందు ఉంది అని తెలుపడం జరిగింది. పలు ప్రాజెక్టులను ఈరోజు రాష్ట్రంలో జాతికి అంకితం చేయడం ఎంతో గర్వకారణం ఉంది. సుండుపల్లె మండలం బిజెపి శాఖ మన ప్రధానమంత్రికి అభినందనలు తెలుపారు. సుధాకర్, నాగమునయ్య, సుబ్బరాజు, సత్యం నాయుడు, గోపాలరాజు, వెంకటరమణ, సుబ్బరామ రాజు పాల్గొన్నారు.

అన్నమయ్య కళావేదికను ప్రారంభించిన జిల్లా ఉప విద్యాశాఖ అధికారి

విశాలాంధ్ర-రాజంపేట: జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో సుమారు రూ 2 లక్షల ఖర్చుతో దాతల సహకారంతో "శ్రీ అన్నమయ్య కళావేదిక " నిర్మించారు. ఈ వేదిక ను గురువారం అన్నమయ్య జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఎల్.నాగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభా కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.జయలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప విద్యాశాఖ అధికారి నాగయ్య మాట్లాడుతూ సమర్థవంతమైన హెడ్మాస్టర్ పాఠశాలలో ఉంటే ఈ విధంగా పాఠశాల అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు. ఈ వేదిక నిర్మాణానికి ఆర్థికంగా సహకరించిన దాతలు విశ్వనాథ్ నాయుడు, బి.అచ్యుత, ఏ.రమణయ్య, వీర ప్రసాద్ లను జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఘనంగా సన్మానించారు. సభా కార్యక్రమం అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజనాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ .నాగయ్య పరిశీలించారు.భోజనం బాగుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎం.ఈ.ఓ-1 కే. రఘునాథ రాజు, ఎం.ఈ.ఓ 2 డి. సుబ్బరాయుడు, పుల్లంపేట ఎం.ఈ.ఓ జి.చక్రధర్ రాజు, పాఠశాలలోని ఉపాధ్యాయినీ - ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అడవి పందులు నుండి పొలాలను కాపాడండి

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలోని వివిధ ప్రాంతాలు వర్షాలు బాగపడి చెరువుల, కుంటలు, పించా ప్రాజెక్టు నిండడంతో ఆయకట్ట రైతులు వరి వేరుశనగ పంటలు చివరి దశలో కోతకు సిద్ధంగా ఉన్నాయి.అయితే అడవిపందుల బెడద ఎక్కువగా ఉంది అడవిపందులు బుధవారం రాత్రి మందలు మందలుగా వచ్చి పంట పొలాలను తినిన ఎక్కువ శాతం త్రొక్కి పాడు చేశాయి. ముడుంపాడు పంచాయతీ బంగ్లా హరిజనవాడకు చెందిన పెద్దివిటి చెన్నయ్య, వరిపంట మూడే రెడ్డి నాయక్ ఎన్టీఆర్ కాలనీ, రామస్వామి రెడ్డి పింఛ తిమ్మారెడ్డిగా రిపల్లె రైతుల పొలాలను అడవి పందులు తొక్కి నాశనం చేశాయి, సోలార్ ను కూడా లెక్కచేయకుండా పంట పొలాల్లో వచ్చి భారీగా నష్టం చేశాయి గత 20 సంవత్సరాల కిందట పందుల శాతం తక్కువగా ఉండేది, ఇప్పుడు మరీ ఎక్కువ అయ్యాయి. వాటి భయానికి రైతులు ఏమి చేయాలో అర్థం కాక సతమత అవుతున్నారు ఎప్పటికైనా అటవీ అధికారులు రైతుల బాధను అర్థం చేసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయి ఏదో విధంగా అడవి దగ్గరగా సోలార్ సిస్టం ఏర్పాటు చేసి అరికట్టాలని అన్నం పెట్టే అన్నదాతలు మొరపెట్టుకుంటున్నారు.

మండల అభివృద్ధి అధికారికి సన్మానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల పరిషత్ కార్యాలయానికి నూతనంగా మండల పరిషత్ అధికారి రామచంద్రారెడ్డి ఇటీవల బాధ్యతలు చేపట్టడంతో ఆయనను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బి మఠం ఇంటిగ్రేటెడ్, వసతి గృహం అధికారి, మునీయ్య, సాంఘిక సంక్షేమం వసతి గృహ అధికారులు, లక్కినేని బాబు, వెంకటేశ్వరమ్మ ఘనంగా సన్మానించారు. వీరితో పాటు పలువురు నేతలు ముడమాల పంచాయతీ సర్పంచ్, భర్త తెలుగుదేశం పార్టీ నాయకుడు వేమిరెడ్డి ముని రెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్య రమేష్ పలువురు సన్మానించి సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి నూతనంగా మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. అందరి సహాయ సహకారాలతో గ్రామాల్లో అభివృద్ధికి కృషి చేస్తానని వారు తెలిపారు.

మోడీ పర్యటనకు శానిటేషన్ సిబ్బంది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న సానిటరీ సిబ్బంది సుమారు 100 మంది కార్మికులు కర్నూల్‌లో ప్రధానమంత్రి పర్యటనలో సానిటేషన్ పనులలో పాల్గొన్నట్లు ప్రజా వైద్య అధికారి డాక్టర్ సౌదాగిరి రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కడప నగరపాలక సంస్థ విధులు నిర్వహిస్తున్న సుమారు 100మంది శానిటరీ కార్మికులు 5 మంది మేస్త్రీలు ముగ్గురు ఇన్స్పెక్టర్లు ఒక ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటిస్తున్న కర్నూల్ లో శానిటేషన్ విధులు నిర్వహించామని తెలిపారు. కర్నూలులో కడప నగరపాలక సంస్థ నుండి వచ్చిన మాకు ఇచ్చినటువంటి బాధ్యతలను, శానిటేషన్‌ను పూర్తిస్థాయిలో నెరవేర్చామని ఆయన తెలిపారు. కడప నగరపాలక సంస్థ నుండి విధులకు హాజరైన కార్మికులు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గోపగుడిపల్లి వాసికి నంది పురస్కారం

విశాలాంధ్ర-రామాపురం: ఈనెల 15, తేదీన హైదరాబాద్ చిక్కడపల్లిలో నిర్వహించిన త్యాగరాయ గాన మహాసభ తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రామాపురం మండల గోపగుడి పల్లె గ్రామానికి చెందిన అక్కల చంద్ర ప్రసాద్‌కు కళారంగంలో సేవారంగంలో చేసినటువంటి సేవలను గుర్తించి నంది పురస్కారం అందుకున్నాడు మండలి బుద్ధ ప్రసాద్ తండ్రి అయినటువంటి మండల వెంకట కృష్ణారావు జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ తెలుగు వెలుగు సాహితీ వేది నందితో పాటు ప్రశంసపత్రం మెడల్ కూడా అందజేశారు. సంస్థ చంద్ర ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నంది పురస్కారం అందుకున్నందుకు గ్రామంలోని ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

రచ్చబండ కోటి సంతకాల లక్ష్యాన్ని సాధించాలి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రచ్చబండ, కోటి సంతకాల సేకరణ లక్ష్యాన్ని సాధించాలని మం డల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి పిలుపుని చ్చారు. గురువారం సూరపురాజుపల్లి, వెంకట రెడ్డిపల్లి ఎస్ టిఎస్ గిరిజన కాలనీలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ రచ్చ బండ కార్యక్రమంలో, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో కార్యకర్తలది, నాయకులది కీలక పాత్ర అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తీసుకురావాలని కోరారు. కూటమి ప్రభుత్వ బెదిరింపులకు భయపడే వారు లేరని తెలుసుకోవాలన్నారు. అక్రమ తప్పుడు కేసులను తిప్పి కొడతామన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో కూటమి ప్రభుత్వం దిట్ట అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రత్నమ్మ, సర్పంచులు శివయ్య, హరికృష్ణారెడ్డి, చంద్రశేఖర్, రమణ, సుబ్బరామరాజు, సుదర్శన్ రాజు, సిహెచ్ రమేష్ బాబు, గునిశెట్టి రమేష్ బాబు, శంకరయ్య, మాజీ జెడ్పిటిసి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా నిశ్చితార్థం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ఉమ్మడి కడప జిల్లా ప్రముఖ పారిశ్రామికవేత్త వీరబల్లి నాగ బసిరెడ్డి, శోభారాణి ఏకైక కుమారుడు, ప్రముఖ యువ పారిశ్రామికవేత, ఎస్విఎంఎస్ టైల్స్ అధినేత వీరబల్లి నాగ సునీల్ రెడ్డి, మనీషా రెడ్డి నిశ్చితార్థం కడప నగర శివారులోని మాధవి కన్వెన్షన్‌లో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వీరబల్లి సుబ్బారెడ్డి సుబ్బారెడ్డి, సుబ్బలక్ష్మి మనవడు వీరబల్లి నాగ సునీల్ రెడ్డి నిశ్చితార్థం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నగర ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, విద్యాసంస్థ అధినేతలు, శ్రేయోభిలాషులు, బంధు మిత్రాదులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

అడవిలో క్షుద్రపూజలు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలోని పోలిమేరపల్లి పంచాయతీ సమీపంలోని గుంతరాచపల్లి అటవీ ప్రాంతంలో రాత్రిళ్లో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు నిర్వహించినట్లు గ్రామస్తులు గుర్తించారు. పశువులను మేపడానికి వెళ్ళిన గ్రామస్తులు మనిషి ఆకారంలో ముగ్గు, కొబ్బరికాయలు, జుట్టు నింపిన సీసాలు వంటివి గమనించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు భయాందోళనలో ఉన్నారు. చెందుతున్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నట్లు కొందరు వెల్లడించారు. స్థానిక అధికారులను వెంటనే విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

మాల మహానాడు సమన్వయకర్తగా అంబరీష్

విశాలాంధ్ర-రామసముద్రం: మదనపల్లి నియోజకవర్గ మాల మహానాడు సమన్వయకర్తగా రామసముద్రం మండలం గజ్జి గంగన పల్లెకు చెందిన అంబరీష్‌ను నియమించిన ట్లు ఆయన తెలిపారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు యమల సుదర్శనం తనకు ఈ బాధితులు అప్పగించారని చెప్పారు. మాలలు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అంబరీష్ పేర్కొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి: ఎంపీడీవో

విశాలాంధ్ర-మైలవరం: గ్రామాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి అంటు రోగాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని మండల అభివృద్ధి అధికారి సోమశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలంలో చాలాచోట్ల ఎక్కడ నీరు అక్కడే ఉంటూ అంటురోగాలకు కారణమవుతాయని కాబట్టి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఎంపీడీవో పెండ్లిమర్రి మండలంలో ఈఓపిఆర్డిగా విధులు నిర్వహిస్తూ ప్రమోషన్‌లో భాగంగా మండల అభివృద్ధి అధికారిగా వచ్చారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు మండల అధ్యక్షురాలు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తామని అన్నారు.

రేషన్ బియ్యం అక్రమాలకు చెక్

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: రేషన్ బియ్యం అక్రమ రవాణాను నిరోధించేందుకు వీలుగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా పౌరసరఫరాల శాఖ 700 మొబైల్ ర్యాపిడ్ కిట్లు అందుబాటులోకి తె చ్చినట్లు రెవెన్యూ శాఖ అధికారులు తెలి పారు. బియ్యం రవాణా సమయంలో అను మానాలను ఈ కిట్ల ద్వారా నివృత్తి చేసుకొనే అవకాశం ఉందని వారు అంటున్నారు. రేష న్ బియ్యం, కాదా కిట్ల ద్వారా పరీక్షించి క్ష ణాల్లో తెలుసు కొనే వీలుందని రెవెన్యూ అ ధికారులు చెబుతున్నారు. పొటాషియం త యో సైనేట్ హైడ్రోక్లోరిక్ యాసిడ్ ద్రావకా లతో ఈ పరీక్ష చేస్తారని తెలుస్తోంది. పరీ క్షించే సమయంలో రేషన్ బియ్యం అయితే ఎరుపుగా మారుతుందని ఈ క్రమంలో చౌక బియ్యం అక్రమ రవాణాను అరికట్టే ఆస్కారం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

జీఎస్టీపై అవగాహన

విశాలాంధ్ర-బద్వేలు: పట్టణంలోని సిద్దవటం రోడ్డులోని ఆర్టీఓ కార్యాలయం వద్ద నుండి ప్రధాన రహదారుల వెంబడి కొనసాగిన ర్యాలీ. నిర్వహించారు. జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎంవీఐ శేఖర్ రావు, బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప, జిఎస్టి వలన పేద మధ్యతరగతి వర్గాలు ఎంతో మేలు జరుగుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఏసిటీవో విజయలక్ష్మి, డిసిటివో శ్రీనివాసులు, ప్రవీణ్‌కుమార్, పట్టణంలోని డ్రైవింగ్ స్కూల్ బైక్ షోరూం షోరూంలా యాజమాన్యం సిబ్బంది రెవెన్యూ, సచివాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఎఫ్‌డిపి పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-రాజంపేట: అన్నమాచార్య విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "స్థిరత్వం వైపు మెకానికల్ ఇంజినీరింగ్‌లో ఉద్భవిస్తున్న సాంకేతికతలు" అనే అంశంపై జాతీయ స్థాయి ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్.డి.పి.) పోస్టర్‌ను అన్నమాచార్య విశ్వవిద్యాలయం ప్రో-చాన్సలర్ అభిషేక్ రెడ్డి విడుదల చేశారు. విడుదల చేసిన మొదటి పోస్టర్‌ను అన్నమాచార్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డా.ఈ.సాయి బాబా రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎం.వి. నారాయణ, అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ప్రిన్సిపాల్, డా.బి.జయరామి రెడ్డి, అన్నమాచార్య విశ్వ విద్యాలయం అడ్మిషన్ల డీన్, డా. జి.సురేశ్‌బాబు, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి, అలాగే సమన్వయకర్తలు డా.బి.దేవ రాజ్ నాయక్, కె.అజయ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ఆరు రోజుల జాతీయ స్థాయి ఎఫ్.డి.పి. కార్యక్రమం అన్నమాచార్య విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజినీరింగ్ విభా

గం ఆధ్వర్యంలో నవంబర్ 3 నుండి 8 వరకు ఆన్‌లైన్ రూపంలో నిర్వహించ బడనుంది. ఈ కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్లు దేశంలోని ప్రముఖ ఐఐటీలు మరియు ఎన్‌ఐటీలుకు చెందిన ప్రొఫెసర్లు మరియు పరిశ్రమ నిపుణులు పాల్గొననున్నారు. ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా బోధకులు శక్తి నిల్వ వ్యవస్థలు, సి.ఎఫ్.డి. విశ్లేషణ, బయోపదార్థాలు, యంత్ర అధ్యయన అనువర్తనాలు, హైడ్రోజన్ ఇంధన సాంకేతికత, ఉష్ణ మార్పిడి, అదితివ్ తయారీ, మరియు ఏ.ఐ.ఎం.ఎల్. ఆధారిత తయారీ విధానాలు వంటి ఆధునిక సాంకేతిక అంశాలను లోతుగా నేర్చుకోనున్నారు. ఈ ఆధునిక పరిజ్ఞానం ద్వారా అధ్యా పకులు తమ బోధనలో సాంకేతికతను సమన్వయం చేసుకొని, విద్యార్థులకు ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అందించ గలుగుతారు. ఫలితంగా విద్యార్థుల్లో పరిశోధనాభిరుచి, సాంకేతిక దృష్టి, స్థిరమైన అభివృద్ధి పట్ల అవగాహన మరింతగా పెరుగుతుందన్నారు.

ఆర్‌ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

విశాలాంధ్ర-కడప: జిల్లాలోని ఆర్‌ఎంపీలు ప్రథమ చికిత్స కేంద్రాలలో పని చేయుచున్న ఆర్‌ఎంపీలు ప్రజల ఆరోగ్యం బాగోలేదని ఆర్‌ఎంపీ ప్రథమ చికిత్స కేంద్రమునకు వచ్చిన వారికి ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి. ఇంజక్షన్లు వేయరాదు, సెలైన్ బాటిల్స్ పెట్టరాదు, మందులు ఇవ్వరాదు, రక్త పరీక్షలు చేయరాదు. ప్రథమ చికిత్స మాత్రం చేసి వారిని దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయవలెను. ఈ నియమనిబంధనలు అతిక్రమించినచో వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని వారి ప్రథమ చికిత్స కేంద్రాలను కూడా సీజ్ చేయడం జరుగుతుంది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు తెలియజేశారు. ప్రజలందరూ మెరుగైన వైద్య సేవల కొరకు అర్హులైన డాక్టర్ల దగ్గర చికిత్స చేయించుకోవాలని తెలియజేశారు. ప్రజలకు ఎవరైనా అనారోగ్య పరిస్థితిలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఉప కేంద్రంలో గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాని చికిత్స చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నూతన టెక్నాలజీ లక్ష్యంగా రైతులు అభివృద్ధి చెందాలి

- ముక్కా వరలక్ష్మి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: సమాజంలో మారుతున్న మార్పులకు అనుగుణంగా నూతన టెక్నాలజీ లక్ష్యంగా చేసుకొని వ్యవసాయ రైతులు అభివృద్ధి చెంది పలువురికి ఆదర్శంగా నిలవాలని కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. ఓబులవారిపల్లి మండలంలోని గద్దలరేవుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కోడూరు చిట్వేలి ప్రధాన రహదారి పక్కన కిసాన్ స్మార్ట్ స్టోర్ మరియు యాప్ అధినేత ఏదోటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిసాన్ స్మార్ట్ యాప్ ను ముక్కా వరలక్ష్మి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకటేష్ రైతులకు అందుబాటులో ఆధునిక సాంకేతికత రూపొందించిన కిసాన్ స్మార్ట్ స్టోర్ యాప్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వ్యవసాయ పరికరాలు, విత్తనాలు,ఎరువులు మరియు పంటల మార్కెట్ ధరల సమాచారం అందించే యాప్ అందుబాటులోకి తీసుకురావడం రైతుల అదృష్టం అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులకు ఏదోటి వెంకటేశ్వర్లు దంపతులు సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సింగమాల విశ్వనాథ రెడ్డి, మహేందర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, దాసరాజు జయప్రకాష్ నారాయణవర్మ, పాత్రికేయులు మలిశెట్టి బాలాజీ, రైతులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎయిడ్స్‌పై అవగాహన సదస్సులు

విశాలాంధ్ర-రాయచోటీ: కడప, అన్నమయ్య జిల్లాల్లో నిర్వహిస్తున్న ఎయిడ్స్ అవగాహన సదస్సులు ద్వారా ప్రజల్లో చైతన్యం వస్తుందని కడప అన్నమయ్య జిల్లాల ఉమ్మడి క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ భాస్కర్ అన్నారు. రాయచోటి పట్టణం గున్నికుంట్ల క్రాస్ రోడ్డు వద్ద గురువారం ప్రజా చైతన్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమ్యూనిటీ బేసిడ్ స్క్రీనింగ్ క్యాంప్‌ను భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంపులో నిర్వహిస్తున్న రక్త పరీక్షలను ఎలా చేస్తున్నారు ఎంతమందికి చేశారు. స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేశారు క్యాంపులో హాజరైన ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది నివారణ చర్యలు ఏమిటి అవగాహన సదస్సులు ద్వారా మీకు వివరించారా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎయిడ్స్ వ్యాధి గురించి సదస్సుల ద్వారా ప్రాజెక్టు మేనేజర్ స్వాతి క్షుణ్ణంగా వివరించారని ప్రజలు ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్ కు తెలియజేశారు. దాంతో ప్రోగ్రామ్ మేనేజర్ భాస్కర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ క్యాంపు నిర్వహిస్తున్న సిబ్బందిని పలు రకాలుగా ప్రశ్నించారు. క్యాంపు ద్వారా ప్రజలకు రక్త నమోనా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రవీణ ఓఆర్ డబ్ల్యు అలేఖ్య, పిఈ లక్ష్మీదేవి, ఎంఅండ్ఇ పవన్ కుమార్, ప్రజలు పాల్గొన్నారు.

విత్తనాల సరఫరాపై అధికారుల నిర్లక్ష్యం

- ఎమ్మెల్సీకు ఫిర్యాదు చేసిన రైతులు

విశాలాంధ్ర-మైలవరం: ప్రతి సంవత్సరం రైతు భరోసాల కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతులకు సబ్సిడీతో కూడిన శనగ విత్తనాలను సరఫరా చేసేవారు. కానీ ఈ ఏడాది ఇప్పటివరకు శనగ విత్తనాలను సరఫరా చేయడంలో అధికారుల నిర్లక్ష్యంగా వహిస్తున్నారని కొండాపురం, ముద్దనూరు, మైలవరం, పెద్దముడియం జమ్మలమడుగు, మండలాలకు చెందిన రైతులు గురువారం సాయంకాలం జమ్మలమడుగు పట్టణంలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, వైకాపా నేత పొన్నపురెడ్డి గిరిధర్ రెడ్డి కీ ఫిర్యాదు చేశారు. రైతులు ఎమ్మెల్సీతో మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు బాగా కురవడంతో ఇప్పటికే పొలాల్లో సేద్యాలు చేసి విత్తనాలు విత్తడానికి సిద్ధంగా ఉన్నామని అయితే అధికారులు కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఈ విషయాన్ని ఉన్నత అధికారులు దృష్టికి వెళ్లి ఆర్బికేలలో విత్తనాలు సరఫరా కు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి రైతులు సమస్యలను అధికారులకు వివరించారు. వెంటనే సబ్సిడీ కింద శేనిగ విత్తనాలను సరఫరా చేసేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

నవంబర్ 30న శ్రీ అన్నమయ్య కీర్తన నృత్య కైంకర్యం

విశాలాంధ్ర- రాజంపేట: శివ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 30వ తేదీన పద కవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 108 అడుగుల విగ్రహం వద్ద వెయ్యి మంది నృత్య కళాకారులతో నటరాజ స్వామి పాదాల సాక్షిగా నృత్య కైంకర్య ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు డాన్స్ మాస్టర్ పెనిగలపాటి శివ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అతిరథ మహారధులు, నృత్య గురువులు సమక్షంలో వెయ్యి మంది నృత్య కళాకారులచే రాజంపేటలో మొట్టమొదటిసారిగా శాస్త్రీయ నృత్య ప్రదర్శన నిర్వహించి నోబుల్ వరల్డ్ రికార్డ్ నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులలో పదిమందిని లక్కీ డ్రిప్ ద్వారా ఎంపిక చేసి 2026 ఉగాదికి మలేషియాలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్ర హం సన్నిధిలో నిర్వహించే నృత్య ప్రదర్శనకు ఐదు రోజుల ఉచిత మలేషియా ట్రిప్‌కు తీసుకె ళ్లడం జరుగుతుందని తెలియజేశారు. నవంబర్ 30న అన్నమయ్య సన్నిధిలో నిర్వ హించు నృత్య కళా ప్రదర్శనను తిలకించేందుకు ఔత్సాహికులు పెద్దఎత్తున పాల్గొని దిగ్విజయం చేయవలసినదిగా కోరారు.

పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-చెన్నూరు: ప్రజలకు జరుగుతున్న మంచి చెడులను పత్రికల ద్వారా ప్రజలకు చూపిస్తే కూటమి ప్రభుత్వానికి నచ్చులేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ నాయ కురాలు భాగ్యమ్మ పేర్కొన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం వచ్చినప్పటినుండి రాష్ట్రంలో అన్యాయా లు అక్రమాలు జరుగుతున్నాయని వాటిని ప్ర జలకు చూపే పత్రికలపై కేసులు నమోదు చే యడం దుర్మార్గమన్నారు ఇటీవల సాక్షి దిన పత్రిక సాక్షి టీవీల పై కేసులను నమోదు చే యడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తన తీరు మార్చుకోవాలని ఏదైనా ప్రజలకు మేలు చేసే పనులు చేయలే తప్ప, పత్రికలపై కేసులు పెట్టడం వెంటనే ఆమె ప్ర శ్నించారు. కూటమి నాయకులు ప్రభుత్వ తీరుపై ఆమె ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే కాలంలో కుటుంబ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పక తప్పదు అన్నారు.

గంగమ్మను దర్శించుకున్న యల్లటూరు

విశాలాంధ్ర-రాజంపేట: మండల పరిధిలోని కొత్త బోయినపల్లి గ్రామంలో శ్రీగంగమ్మ దేవస్థానం నందు ఎంతో ప్రతిష్టాత్మకంగా శ్రీ గంగమ్మ జాతర ఉత్సవం నిర్వహించారు. ఈ జాతరకు నిర్వాహకులు, గ్రామస్తులు, స్థానిక జనసేన నాయకుల ఆహ్వానం మేరకు గురువారం జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు జాతర మహోత్సవంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యల్లటూరు మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మేరువ సుబ్బరాయుడు, మేడా జానకి రామయ్య, నల్ల బాబు, బొడిచెర్ల సుబ్బరాయుడు, పొట్టు శంకరయ్య, మేడా శ్రీకాంత్, ద్వారక మరియు రాజంపేట జనసేన నాయకులు, మాజీ జెడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మౌలా, గాజుల కులాయప్ప, గూడూరు శ్రీనివాసులు, వెలిగండ్ల శ్రీనివాసరాజు, సాయిరాజు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వజ్రోత్సవంలో తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన ప్రముఖ సంఘ సేవకుడు, కళాతపస్వి, గాంధీయవాది బచ్చేల పాటి గోపాలకృష్ణ సాయి సామాజిక సాంస్కృతిక వజ్రోత్సవ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, కేవీ రమణా చారి, మండలి బుద్ధ ప్రసాద్, వసంత కృష్ణ ప్రసాద్, మంజుభార్గవి, సంజయ్ కిషోర్, గుమ్మడి గోపాలకృష్ణ సుద్దాల అశోక్ తేజ, విజయ భాస్కర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్లు పరిశీలన

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి పంచాయతీ పరిధిలో నిర్మాణదశలో ఉన్న సిసి రోడ్లను గురువారం టిడిపి మండల ఇన్‌చార్జి రఘునాథరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో అధ్వాన్నస్థితిలో ఉన్న రోడ్లను కూటమి ప్రభుత్వం చక్కదిద్దుతోందన్నారు. వైసిపి పాలనలో అధ్వానస్థితిలో ఉన్న రోడ్ల వల్ల ప్రజలు నరకయాతన అనువించారన్నారు. మాజీ సీఎం జగన్ రోడ్ల గురించి విస్మరించారన్నారు. వేంపల్లిలో ఐదేళ్ల పాటు రోడ్ల దుస్థితి వల్ల ప్రజలు అవస్థలు పడ్డారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక సునాయసంగా ప్రయాణించడానికి రోడ్లను చక్కగా తీర్చిదిద్దుతోం దన్నారు. వేంపల్లి మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఆయన వెంట కూటమి నాయకులు ఉన్నారు.

పేద విద్యార్థులకు ఎస్‌బిఐ చేయూత

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ అమరేంద్ర కుమార్ సుమన్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా 20 మంది పేద మహిళా విద్యార్థులకు సైకిల్స్ మరియు స్కూల్ బ్యాగ్స్ అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి వచ్చిన పేద విద్యార్థులకు ఎస్.బి.ఐ అండగా ఉంటుందని తెలిపారు. పేద విద్యార్థులు చదువుకు వెనుకాడకుండా ఉన్నత చదువులు చదివేందుకు ఎస్బిఐ అండగా ఉంటుందని తెలిపారు. ఎస్బిఐ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. విద్యార్థులపై చదువులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించు ఉపకార వేతనాలు మరియు ఇతర ప్రోత్సాహకాలు గురించి కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ వి హేమ, రీజినల్ మేనేజర్ సాయి కృష్ణ కిషోర్ మరియు శ్రీకాంత్ రెడ్డి రవి కుమార్ పాల్గొన్నారు.

పులివెందుల పట్టణ వైసిపి ఇన్చార్జిగా దుష్యంత్ రెడ్డి



విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జిగా దుష్యంత్‌రెడ్డి నియమితులయ్యారు. స్థానిక బాకరాపురంలో గురువారం నిర్వహించిన కోటి సంతకాల సేకరణలో ఈ విషయాన్ని ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రకటించారు. అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎలక్షన్స్ ఇన్చార్జిగా దుష్యంత రెడ్డిని వ్యవహరిస్తారన్నారు. ప్రస్తుతం ఇన్‌చార్జిగా కొనసాగుతున్న వైఎస్ మనోహర్‌రెడ్డికి వయోభారం పడుతుండడంతో మనోహర్ రెడ్డికి చేదోడు వాదోడుగా దుష్యంత్ రెడ్డి ఉంటారన్నారు. రాబోయే పులివెందులలో మున్సిపల్ ఎలక్షన్లకు దుష్యంత్ రెడ్డి ప్రతి కార్యకర్తకు నాయకులకు అందుబాటులో ఉంటాడని వైఎస్ అవినాష్ రెడ్డి స్పష్టంచేశారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాల్సిందే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తక్షణం ఆపాల్సిందేనని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని మాజీ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజద్ బాష, అన్నమయ్య జిల్లా వైసీపీ పరిశీలకులు కె.సురేష్ బాబు డిమాండ్ చేశారు. కోటి సంతకాల సేకరణలో భాగంగా గురువారం 23వ డివిజన్ కార్పొరేటర్ తుంగా విజయలక్ష్మీ, డివిజన్ ఇన్చార్జి ఐస్క్రీం రవిల ఆధ్వర్యంలో స్థానిక నాగరాజుపేటలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న అంజద్బాష, సురేష్ బాబు మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన విద్యా వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యతని ఆ బాధ్యతను కోటి సంతకాల సేకరణలో వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వం విస్మరించి మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్రెడ్డి తెచ్చిన పది మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడం దారుణమన్నారు. ప్రైవేటీకరణ వల్ల పేదలకు నాణ్యమైన వైద్యం అందకపోవడమే కాకుండా పేద విద్యార్థులకు మెడిసిన్ విద్య కూడా భారమై దూరమవుతుందన్నారు. ప్రతి యేడాది రూ. వెయ్యికోట్లు కేటాయిస్తే ఈ మెడికల్ కాలేజీలు పూర్తవుతాయన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి మెడికల్ కాలేజీలు పోతే పేదలకు మెరుగైన వైద్యం భారమవుతుందన్నారు. మరో రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తే అన్ని మెడికల్ కాలేజీలు పూర్తయి అందుబాటులోకి వస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కడప నియోజకవర్గం ప్రైవేటీకరణ వల్ల ప్రైవేటు ఆస్పత్రులు ప్రజలను దోచుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రజా నిధులతో ఏర్పాటు చేసిన భవనాలు, ఆస్పత్రులు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగాలని, ప్రజారోగ్య వ్యవస్థను పరిరక్షించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రజలంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాకా సురేష్, షఫీ, వైసీపీ నాయకులు జయచంద్రారెడ్డి, క్రిష్ణమూర్తి, మోతుకూరి సుబ్బరాయుడు, గుంటి ప్రసాద్, ఇలియాస్, టిపి. సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీలో
తెలుగు తమ్ముళ్ల జోష్

విశాలాంధ్ర-వేంపల్లి: కర్నూలు జిల్లాలో గురువారం నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్ల జోష్ కనిపించింది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్‌లు పాల్గొన్న విషయం తెలిసిందే. కార్యక్రమానికి భారీగా తరలివస్తున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి కార్యక్రమాలకు ఆర్డినేటర్ వెంకట సత్యనారాయణ రాజుతో కలిసి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి బార్ గేట్ వ్యవస్థలో మార్పులు చేర్పులు చేశారు. వీరి పర్యవేక్షణలో ఎలాంటి ఇబ్బందులు కలుగలేదని, అలాగే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ విజయవంతమైనట్లు తెలుగు తమ్ముళ్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

క్యూఆర్‌కోడ్ స్కాన్‌తో నకిలీ మద్యం విక్రయాలకు చెక్

విశాలాంధ్ర-పులివెందుల: క్యూఆర్‌కోడ్ స్కాన్ ద్వారా నకిలీ మద్యం విక్రయాలకు చెక్ పెట్టవచ్చని ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి తెలిపారు. పులివెందుల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో గల 19 వైన్ షాపులు, బార్ లైసెన్సీ దారులు, నౌకరునామాదారులకు ఇటీవల ప్రభుత్వం లాంచ్ చేసిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌పై సీఐ చెన్నారెడ్డి అవగాహన కల్పించారు. డౌన్లోడ్ చేయించి ఆ యాప్ ఏ విధంగా పనిచేస్తుందో వారికి పూర్తిగా వివరించారు. అదేవిధంగా ప్రతి వైన్ షాపుకు వెళ్లి సురక్ష అప్ ద్వారా ప్రతి మద్యం బాటిళ్లను క్యూఆర్ కోడ్ స్కాన్ అమ్మేలా వారికి తెలియజేశారు. షాపు వద్ద గల వినియోగదారులకు కూడా ఈ సురక్ష అప్ ను డౌన్లోడ్ చేయించి అది ఎలా పని చేస్తుందో విశదీకరించారు. ఈ అప్ ద్వారా నకిలీ మద్యాన్ని పూర్తిగా గుర్తించడానికి వీలవుతుందని, మద్యం వినియోగదారులు తీసుకుంటున్నారో ఆ బాటిల్ పై వివరాలను ఈ సురక్ష అప్ ద్వారా ఒరిజినల్ కాదా అని చాలా సులభంగా గుర్తించవచ్చని చెన్నారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. వినియోగదారులు ఈ ఎక్సైజ్ సురక్ష అప్ ను డౌన్లోడ్ చేసుకోవాలిందిగా ఆయన కోరారు. ఈ సురక్ష అప్ వినియోగదారులకు ఒక మార్గదర్శిలాగా ఉపయోగపడుతుందన్నారు. ఈ అప్ గురించి కానీ లేదా ఏదైనా ఇతర వివరాలు 9866609927, 9440902603. నంబరును సంప్రదించాలిందిగా ఆయన కోరారు.

సమస్యను పరిష్కరించకుండానే రైతులకు నోటీసులు

విశాలాంధ్ర-పులివెందుల: బెంగళూరు టు విజయవాడ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో భాగంగా చింతల జూటూరు గ్రామం పరిధిలోని పులివెందుల బ్రాంచ్ కెనాల్ మీద వేస్తున్న అండర్ పాస్ బ్రిడ్జి రైతుల వ్యవసాయ యంత్రాలు పోవుటకు వీలుగా లేకపోవడంతో ఆ సమస్య గురించి మూడు నెలల క్రితం ఆర్డీవో చిన్నయ్య వినతి పత్రం అందజేశారు. కానీ ఆర్డీవో ఆ సమస్యకు పరిష్కారం చూపకుండా ఏ రైతులయితే వారికి న్యాయం చేయమని విన్నవించుకున్నారో ఆ రైతులకే నోటీసులు పంపించారు. ఈరోజు నోటీసులు అందుకున్న రైతులు గురువారం ఆర్డీవో కార్యాలయం వద్దకు వెళ్లి ఆర్డిఓ చిన్నయ్య సమక్షంలో వారు పంపిన నోటీసులకు అర్థం ఏమని అడిగారు. అలాగే మా సమస్య పరిష్కరించకుండా మాకే నోటీసులు పంపించడం ఏంటని ఆర్డీవోను ప్రశ్నించారు. అందుకు ఆర్డీవో స్పందిస్తూ నేను మళ్లీ పులివెందుల బ్రాంచ్ కెనాల్ దగ్గర జరుగుతున్న హైవే పనులను వీక్షించి మీ సమస్య పరిష్కారమునకు మార్గం చూపిస్తానని హామీనిచ్చినట్లు రైతులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా రైతులు డిబిఎల్ కంపెనీ చేస్తున్న అక్రమ మట్టి తరలింపు గురించి ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. అందుకు అక్రమంగా తరలిస్తున్న మట్టిని తక్షణమే ఆపేస్తానని హామీఇచ్చారు. ఆర్డీవోను కలిసిన వారిలో చింతల జూటూరు, పెద్ద జూటూరు, గొల్లల గూడూరు, పెర్నపాడు రైతులు ఉన్నారు. ఈ విషయంలో బిజెపి, టిడిపి, వైసిపి నాయకులు రైతులకు మద్దతు ప్రకటించారు.

ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రజ్ఞుడు అబ్దుల్ కలామ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: భారతదేశ మాజీ రాష్ట్రపతి డా. ఏపీజె అబ్దుల్ కలామ్ 95వ జయంతి సందర్భంగా అబ్దుల్ కలామ్ సేవా సమితి అధ్యక్షుడు, ఆడిటర్ పఠాన్. తౌహిద్ ఖాన్ ఆధ్వర్యంలో కడప నగరంలో ఉన్న బాసట చిల్డ్రన్స్ హోమ్‌లో విద్యార్థులకు పుస్తకాలు, క్యాలిగ్రఫీ పుస్తకాలు, స్టేషనరీ ఇవ్వడం జరిగింది. ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, క్యాలిగ్రఫీ పుస్తకాలు, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా తౌహిద్ ఖాన్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు, యువతకు మార్గనిర్దేశకుడు, జీవితాంతం దేశ ప్రతిష్ట కోసం తపించిన దేశ భక్తుడు అబ్దుల్ కలామ్ అన్నారు. అబ్దుల్ కలామ్ మన మధ్య లేకపోవడం చాల బాధాకరమైన విషయమని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి స్థాయికి ఎదగాలని, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలామ్ సేవా సమితి సభ్యులు ఫారుక్, ఆర్డీఎస్ ఫౌండర్ జోసెఫ్, ఎస్ఆర్పి ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రదీప్, శరన్ కుమార్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

సామాజిక భద్రతకు శక్తి యాప్ ఒక వరం

పులివెందుల సీఐ సీతారామిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: సామాజిక భద్రతకు శక్తి యాప్ వరంలాంటిదని పులివెందుల సీఐ సీతారామిరెడ్డి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారంగా, ప్రధానమంత్రి ఉచ్చతర శిక్ష అభియాన్ పథకం క్రింద స్థానిక పట్టణ వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళల చైతన్యం కొరకై శక్తి యాప్ యొక్క విషయాలను విద్యార్థినీలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి పులివెందుల సిఐ సీతారామిరెడ్డి మాట్లాడుతూ మారుతున్న సమాజంలో కలిగే విభిన్న రకాల సాంకేతిక మార్పుల వలన కలిగే దుష్ప్రభావాలను ఏ విధంగా ఎదుర్కోవాలో విద్యార్థినీలకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. శక్తి యాప్ అనునది మహిళల వ్యక్తిగత సామాజిక భద్రతకు వరము లాంటిదని, దానిమీద అవగాహన కలిగి సమాజ హితము కొరకు ఉపయోగపడాలని తెలియజేశారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొనే సంక్లిష్ట సమస్యలకు శక్తి యాప్ ఒక రక్షక భటుడు మీ వెంట ఉన్నట్లేనని ఈ యాప్‌ను ప్రతి ఒక్కరు తమ ఆండ్రాయిడ్ మొబైల్ లలో ఇన్స్టాల్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉషా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, అధ్యాపకులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ నాగలక్ష్మి దేవి, అరవింద, షఫీవుద్దీన్, కిరణ్ మై, డాక్టర్ మల్లేశ్వరమ్మ, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కేశమ్మ, వినోద్, పీ.డీ తేజ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో ఎన్.సి.సి ఎంపికలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: దేశభక్తి, క్రమశిక్షణ, త్రివిధ దళాలలో ఉద్యోగ అవకాశాలు కోసం ఎన్.సి.సి ఎంతగానో ఉపయోగపడు తుందని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ జి రవీంద్రనాథ్ అన్నారు. అక్టోబర్ 17 అనగా శుక్రవారం 30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్. సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాలలో ఎన్.సి.సి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ఎన్.సి.సి అధికారి కెప్టెన్. డాక్టర్.నీలయ్య తెలియజేశారు. నాయకత్వ లక్షణాలు, మంచి శరీర సౌష్టవం, మరియు ఎటువంటి సమస్యలు ఎదురైనా ఎదుర్కొనే దృఢ సంకల్పం ఎన్.సి.సి ద్వారా అలబడతాయని కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని అన్నారు. ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు సంబంధిత ధ్రువ పత్రాలతో శుక్రవారం ఉదయం 6 గంటలకు కళాశాల ఎన్.సి.సి అధికారులను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ మహేష్ పాల్గొన్నారు.

యూనివర్సిటీ ఉత్తమ ప్రోగ్రాం ఆఫీసర్‌గా డాక్టర్ అంకాల నాగరాజు ఎంపిక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ అవార్డు కార్యక్రమంలో ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి), కడపకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. అంకాల నాగరాజు విశ్వవిద్యాలయ స్థాయి ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా ఎంపికయ్యారు.ఈ సందర్భంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్, డా. నాగరాజును ప్రశంసాపత్రం, మెమెంటో, శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ పద్మ, యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు వెంకటరామిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, విశ్వవిద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుబ్బరాయుడు మృతికి రైతు సంఘాల నివాళి

విశాలాంధ్ర-కడప రూరల్: నీటిపారుదల శాఖ రిటైర్డ్ ఇంజనీర్ సుబ్బరాయుడు మృతికి గురువారం స్థానిక ఎద్దుల ఈశ్వర్ రెడ్డి హాల్లో రైతు సంఘాల నేతలు కేసీ కెనాల్ ఆయకట్టుదారుల సంఘం మాజీ అధ్యక్షుడు దేవగుడి చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సిపిఐ ఏపీ రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు రైతు సంఘం గాలి చంద్ర, అధ్యక్ష కార్యదర్శులు ఎంవి సుబ్బారెడ్డి, పి భాస్కర్, సిపిఎం రైతు సంఘం దస్తగిరి రెడ్డి, మండల భాస్కర్, వైయస్ఆర్‌పీ రైతు విభాగం రూక అశోక్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి శాపానికి పాలకుల నిర్లక్ష్యానికి నిత్య కరువులతో తల్లడిల్లుతున్న రాయలసీమ నీటి వెతలు తీరాలంటే కృష్ణా నదిజలాలు రాయలసీమకు మళ్లించే ఏకైక శరణ్యమని రాయలసీమ రైతాంగం పార్టీలకతీతంగా ప్రజా ఉద్యమం నిర్వహించిందన్నారు. ఉద్యమాల నేపథ్యంలో ఈ ప్రాంతం నుండి నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న ఇంజనీర్లలో ఎం.సుబ్బరాయుడు ఒకరన్నారు. ఆయన ఆలోచన నుండి పుట్టుకొచ్చిన తుంగభద్రపై గుండ్రేవుల ప్రాజెక్టు, వేదవతి నదిపై ఎత్తిపోతల ప్రాజెక్టు, కేసీ కెనాల్ చివరి ఆయకట్టు స్థిరీకరణకు రాజోలి రిజర్వాయర్ వంటి ప్రాజెక్టులు నిర్మాణానికి నోచు కోకపోవడం విచారకరమన్నారు. సుబ్బరాయుడు స్ఫూర్తితో రాయల సీమ నీటి పార్దుల ప్రాజెక్టులు గాలేరు నగరి హంద్రీనీవా తెలుగు గంగా రాజోలి గుండ్రేవుల వేదవతి పూర్తికై సమరశీల పోరాటాలు చేయడమే ఆయనకు ఘనమైన నివాళిని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట్ శివ వ్యవసాయ కార్మిక సంఘం సి.సుబ్రహ్మణ్యం, మునయ్య, యానాదయ్య, కె.కృష్ణమూర్తి, నాగిరెడ్డి, భద్రయ్య, గురవయ్య, నాగేశ్వరరావు, రామ్మోహన్ రెడ్డి, పకీరప్ప, ఏఐవైఎఫ్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ కుట్రలను తిప్పికొడతాం

కోటి సంతకాల సేకరణలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి స్పష్టీకరణ

విశాలాంధ్ర-పులివెందుల: వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విషయంలో కూటమి ప్రభుత్వ కుట్రలను తిప్పికొడతామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి స్పష్టీకరిం చారు. స్థానిక వైసిపి అధినేత జగన్ క్యాంప్ కార్యాలయంలో గురువారం మాజీ సీఎం జగన్ ఆదేశాల మేరకు చేపట్టిన సంతకాల సేకరణలో ఆయన పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత వైసిపి ప్రభుత్వం ఎంతో అద్భుతంగా వైద్యకళాశాలలను నిర్మించిం దన్నారు. కానీ పిపిపి (ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం) తో వాటిని ప్రైవేటుపరం చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం సరికాదన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రైవేటీకరణను వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. కోటి సంతకాల సేకరణకు విశేష సంఖ్యల ప్రజలు తరలిరావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 70వేలకు పైబడి సంతకాలు సేకరించేలా ప్రణాళికలను సిద్ధంచేశామన్నారు. వైఎస్ జగన్ పిలుపు మేరకు ఎంతో మంది స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేయడం అభినందనీయమన్నారు. పులివెందులతో పాటు లింగాల, తొండూరు, సింహాద్రిపురం మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో ఇక్కడికి రావడం శుభపరిణామ న్నారు. ప్రజారోగ్యరంగాన్ని చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది అన్నారు. 5 ఏళ్ల వైకాపా పాలనలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైద్య రంగాన్ని సువర్ణ అధ్యాయంగా మారిస్తే, చంద్రబాబు ఆ కార్యక్రమాలను నీరుగారుస్తూ ప్రజలకు ఆరోగ్య భద్రత లేకుండా చేస్తున్నారు. ప్రతి జిల్లాకు ఒక బోధనాసుపత్రి ఉండాలన్న సంకల్పంతో తెచ్చిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ, తన బినామీలకు, తన మనుషులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను వైకాపా వ్యతిరేకిస్తుందన్నారు. ప్రజావైద్యం ప్రజల హక్కు, ప్రజల ఆస్తులు ఎప్పటికీ ప్రజలకే చెందాలి అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకూడదని రాష్ట్రవ్యాప్తంగా అందరూ కదంతొక్కుతు న్నారన్నారు. మనకోసం మన జగన్మోహన్ రెడ్డి 26 జిల్లాలకు 29 మెడికల్ కాలేజీలను నిర్మించి ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా చేయాలనుకునే సంకల్పానికి నడుం బిగించడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు వాటిని తుంగలో తొక్కాలని చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల వైకాపా ఇంచార్జ్ వైయస్ మదన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్వి సతీష్ కుమార్ రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి, పులివెందుల మున్సిపాలిటీ అదనపు ఇన్చార్జిగా నియమితులైన దుష్యంత్ రెడ్డి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం శ్రీసాయికే సాధ్యం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: సమాజంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం మెగా జాబ్ మేళాలను నిర్వహించి అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం శ్రీసాయి డిగ్రీ కళాశాలకే సాధ్యం అని నిరూపించామని ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య పేర్కొన్నారు. గురువారం ఏపి స్కిల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో శ్రీసాయి డిగ్రీ కళాశాలలో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా జాబ్ మేళాకు 286 మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకోగా 122 మంది నిరుద్యోగులు ఉద్యోగానికి అర్హత సాధించారన్నారు. యోగి వేమన యూనివర్సిటీ డీన్ సిడిసి ప్రొఫెసర్ కె రఘుబాబు మాట్లాడుతూ మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి స్కిల్ డెవలప్మెంట్ అదనపు నైపుణ్యాభివృద్ధి అధికారి ఆరీఫ్, కళాశాల డైరెక్టర్ పి. శ్రీనివాసులు, జిల్లా ప్లేస్ మెంట్ అధికారి వెంకటేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సౌకర్యం కల్పించాలి: సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-బద్వేలు: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ పట్టణ సమితి లక్ష్మీ పాలెం గ్రామాన్ని సందర్శించడం జరిగింది. అక్కడి ప్రజలు అనేక సంవత్సరాలుగా నీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని తెలిసి అక్కడ ప్రాంతం పరిశీలన చేయడం జరిగింది. ఈ సమస్యలు త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు మాట్లాడుతూ మున్సిపాలిటీ లోని వివిధ వార్డులలో అనేక సమస్యలు దీర్ఘకాలికంగా కొనసాగుతున్నాయని దీనికి కారణం మున్సిపాలిటీ అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే కారణమని అన్నారు. సంవత్సర కాలంగా లక్ష్మీ పాలెం లో ఉన్నటువంటి ప్రజలకు నీళ్లు అందించాలని వేసినటువంటి బోరు నేటికీ కనీసం కనెక్షన్ లేకుండా నిరుపయోగంగా పెట్టడం మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం ఏంటో తేటతెల్లంగా అర్థమవుతుందని అన్నారు కనీసం ఆ బోరుకు స్టార్టర్ కనెక్షన్ ఇస్తే అక్కడ ఉన్నటు వంటి కుటుంబాలకు నీటి సౌకర్యం కల్పించవచ్చని అన్నారు. రెండు రోజుల లోపల ఈ సమస్యను పరిష్కారం చేసి ప్రజలకు నీరు అందించాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. జిల్లా సమితి సభ్యులు పడిన వెంకటరమణ పట్టణ నాయకులు మునిరత్నం వరికుంట్ల శీను రమణా పాల్గొన్నారు.

పుత్తా నరసింహారెడ్డి దృష్టికి నగర మైనార్టీ నాయకుల సమస్యలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మైనార్టీ నాయ కులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్తానని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి హామీ ఇచ్చారు. గురువారం నగరంలోని పెద్ద దర్గాలో టిడిపి సీనియర్ నాయకులు మాబుల్లా ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు కమలాపురంలోని పుత్తా నరసింహారెడ్డి కార్యాలయానికి వెళ్లారు. ముందుగా పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాబుల్లా మాట్లాడుతూ నగరంలోని మైనార్టీ నాయకులు ప్రస్తుత టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి తీరు పట్ల అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. నగర కమిటీలో టిడిపికి చెందినవారు ఎవరూ లేరని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై స్పందించిన పుత్తా నరసింహారెడ్డి మైనార్టీల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కడప నియోజకవర్గ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. కార్యక్రమంలో 32 వ డివిజన్ ఇంచార్జి వాహీద్, 39 వ డివిజన్ ఇంచార్జి షా మహమ్మద్, 35 డివిజన్ ఇంచార్జి అష్రఫ్ అలీఖాన్, రఫీక్ ఖాన్, 31 వ డివిజన్ ఎజాజ్ అహ్మద్, 37వ డివిజన్ చాంద్బాషా, పెద్ద ఎత్తున మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవాలని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ అన్నారు. స్థానిక ఫుడ్ టెక్నాలజీ కళాశాలలో గురువారం ప్రపంచ ఆహార దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెంగుళూరు గ్లోబల్ గ్రీన్ కంపెనీ కి చెందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రమోహన్, విశిష్ట అతిథులుగా ప్రొద్దుటూరు శ్రీనిధి డైరీ కి చెందిన క్వాలిటీ డిపార్ట్మెంట్ హెడ్ జె.చంద్రశేఖర్, పులివెందుల వ్యవసాయ కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్. లక్ష్మీపతి విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కూడా పోషకాహార లోపం, ఊబకాయం వంటి సమస్యలతో కొంత మంది ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. ముఖ్య అతిథిగా వచ్చిన డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రమోహన్ ఆహార భద్రత గురించి వ్యాఖ్యానించారు. విశిష్ట అతిథులుగా వచ్చిన చంద్రశేఖర్, డాక్టర్ లక్ష్మీపతి ఆహార పదార్థాలను నిల్వ ఉంచడానికి కొత్త పద్ధతులను కనుగొ నాలని, పరిశోధనా దృక్పథంతో ఆలోచించాలని విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా ఫుడ్ టెక్నాలజీ నాలుగవ సంవత్సర విద్యార్థులు తమ ఎక్స్పీరియన్షియల్ లెర్నింగ్ ప్రోగ్రామ్ లో తయారు చేసిన వివిధ ఆహార ఉత్పత్తుల ప్రదర్శన చేశారు. సాహిత్య పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల అసోసియేట్ డీన్ మరియు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం చివరిలో గత నెల ఎన్.ఎస్.ఎస్ వ్యవస్థాపక దినోత్సవంలో రక్తదానం చేసిన విద్యార్థులకు కళాశాల అసోసియేట్ డీన్, అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, ఇంజనీర్ నజ్మా, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాషా, బి. మాధవి, డాక్టర్ ప్రదీప్, యన్.వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి, వీడి. డాక్టర్ రాజశేఖర్, స్నేహిత అమృత హస్తం అధ్యక్షులు రాజు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మురికి నీటిపై స్పందించిన అధికారులు



విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని ఎగువ నేలటూరు పంచాయతీ ఎస్సీ కాలనీలో ఊరు బయట ఉన్న తాతప్ప చెరువు నుండి ఎస్సీ కాలనీలోకి చెరువు ఊటనీరుతో ఆ కాలనీ అంతా మురికి మయం కావడంతో గ్రామమంతా బురదమయ మైంది. బేస్ మట్టంలోకి నీరంతా చేరి ఇల్లు కూలిపోయేందుకు సిద్ధంగా ఉండడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతు న్నారు. అదేవిధంగా వృద్ధులు చిన్నపిల్లలు విష జ్వరాలకు గురవుతున్నారని విశాలాంధ్ర దినపత్రికలో వచ్చిన వార్త కథనాల మేరకు అధికారులు స్థానిక సర్పంచ్, మస్యం భార్గవితండ్రి రామ సుబ్బారెడ్డితో ఎస్సీ కాలనీ సందర్శించి కాలనీ వాసులతో మాట్లాడి మురికిని తొలగించే కార్యక్రమం చేపట్టారు. యంత్రాలతో మట్టిని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి పెద్దల సహాయ సహకారాలతోనే ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దిరసవంచ సర్పంచ్ రాళ్లపాటి అమీర్ భాష, గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారు.

గిరిజన మహిళ అనుమానాస్పద మృతి - ప్రజా సంఘాల ఆందోళన

విశాలాంధ్ర - పీలేరు: సదుం మండల పరిధిలో చోటుచేసుకున్న వివాహిత మహిళ అనుమానాస్పద మృతి కలకలం రేపుతోంది. సదుం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కె. విజయ (45) బుధవారం ఉదయం మృతదేహంగా లభించారు. పీలేరు పట్టణంలోని తిరుపతి రోడ్డులో ఉన్న శశి ఆర్థో హాస్పిటల్‌లో ఉద్యోగం చేస్తూ, మంగళవారం సాయంత్రం విధులు ముగించుకుని ఇంటికి బయలుదేరారు. అయితే బుధవారం ఉదయం స్వగ్రామం సమీపంలోని మామిడి తోటలో ఆమె మృతదేహం బయటపడింది. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె భర్త విదేశీ దేశమైన కువైట్‌లో పనిచేస్తున్నారు. తల్లి మృతి వార్తతో పిల్లలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం ఉదయం పీలేరు పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు కిల్లా విజయ్ కుమార్, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు పురుషోత్తం, గురునాథ్ తదితరులు మాట్లాడుతూ, "కొత్తకోట విజయ మృతి సహజం కాదని, ఆమెను హత్య చేసినట్లు అనుమానం కలుగుతోంది. పోలీసులు నిజాయితీగా దర్యాప్తు చేసి నిందితులను గుర్తించి కఠిన శిక్ష విధించాలి అని డిమాండ్ చేశారు. అలాగే మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఆమె ఇద్దరు కుమారులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు, ప్రజా సంఘ నాయకులు, గిరిజన ప్రతినిధులు మరియు స్థానికులు పాల్గొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇన్ పేషెంట్లు ఉన్నప్పుడే హాస్పిటల్ సీజ్

విశాలాంధ్ర - పీలేరు: అశ్విని హాస్పిటల్ సీజ్ వ్యవహారంపై జిల్లా వ్యాప్తంగా ఆగ్రహా వేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇన్ పేషెంట్లు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఉండగానే సీజ్ చేయడం, రోగుల ప్రాణాలపై నిర్లక్ష్యం చూపడం, చట్టపరమైన ప్రమాణాలను తుంగలో తొక్కడం అన్నీ కలిపి వైద్యశాఖ అధికారుల అహంకారం, అజాగ్రత్తకు నిదర్శనమని విద్యార్థి సంఘాలు తీవ్రంగా స్పందించారు. వై.ఎస్.ఆర్.ఎస్.యూ రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర చక్రధర్, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ మాట్లాడుతూ ఇన్ పేషెంట్లు ఉన్న సమయంలో హాస్పిటల్‌ను సీజ్ చేయడాన్ని వారు వ్యతిరేకించారు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని విచారణ జరపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టకేలకు న్యాయం గెలిచింది..మీడియా,....విద్యార్థి సంఘాల కలయికలో కథనాల ప్రకారం....జిల్లా కలెక్టర్ స్పందించి..ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు సిజ్ చేసిన అశ్విన్ హాస్పిటల్ తెరుచుకుంది.

మహిళ ఆత్మహత్యా యత్నం

విశాలాంధ్ర- మదనపల్లె : చేనేత మగ్గాల యజమాని టార్చర్ తాళలేక మహిళ ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఈ సంఘటన గురువారం కురబలకోట మండలంలో జరిగింది. బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు.. రాయచోటి మండలం, పెద్ద కోడివాండ్లపల్లి కి చెందిన రాజశేఖర్, నాగవేణి దంపతులు ఆరేళ్ల క్రితం కురబలకోట మండలంలోని చేనేత నగర్ లో ఉంటున్న లోకేశ్వర్ రెడ్డి వద్ద కూలిమగ్గాలు నేసేందుకు వచ్చారు. అడ్వాన్స్ గా రూ. 1,60,000 తీసుకున్నారు. ఆరేళ్లుగా దంపతులిద్దరూ మగ్గాలు నేస్తూ ప్రతీవారం రూ. 10,000 జమ చేస్తూ వచ్చారు. అయినా అప్పు తీరలేదని యజమాని వేధింపులకు గురి చేయడం, బయట పనులకు వెళ్లనీయకుండా నిర్భందించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన నాగవేణి ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది.

వ్యాపారి శ్రీకాంత్ మిస్టరీ మరణం విషాద భరితం

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లెలో వ్యాపారి శ్రీకాంత్ అదృశ్యం మిస్టరీ వీడకపోవడంతో కథ కంచికేనా అని ఆరోపణలు వెల్లువెత్తాయి. మదన పల్లె కమ్మగడ్డవీధి ఎక్స్‌టెన్షన్ లో నివాసముంటున్న శ్రీకాంత్ (50) స్థానిక చిత్తూరు బస్టాండ్ లో గాయత్రి మెడికల్ స్టోర్ ను నిర్వహిస్తున్నాడు. కాగా వ్యాపార నిమిత్తం అప్పులు ఎక్కువైన నేపథ్యంలో ఒత్తిడి భరించలేక పోతున్నాను.. అమ్మను బాగా చూసుకోండని తన ఇద్దరు కుమారుల సెల్ ఫోన్లకు మెసేజ్ లు పెట్టి సెప్టెంబర్ 27న షాప్ ను మూసేసి వెళ్లిపోయాడు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా, పుంగనూరు మండలం, ఈడిగపల్లి యాతాలవంకలో గురువారం శ్రీకాంత్ మృతదేహం బయటపడింది. ఈ మేరకు కుటుంబ సభ్యులు, పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని గుర్తుపట్టారు. ఈ మేరకు ఒకటో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఉపశమనం

అవగాహన ర్యాలీకి విశేష స్పందన

విశాలాంధ్ర - పీలేరు: పీలేరు పట్టణంలో గురువారం నాడు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి. విజయ కుమారి ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గింపు పై అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమంలో వాహనదారులు, వాహన డీలర్లు, డ్రైవర్లు, వ్యాపారులు, ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నుండి పీలేరు క్రాస్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించబడింది. ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. జీఎస్టీ తగ్గింపు ప్రజలకు ఉపశమనంసుస్థిర రవాణ సమగ్ర అభివృద్ధి" వంటి నినాదాలు ర్యాలీని ఆకర్షణీయంగా మార్చాయి. ర్యాలీ అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి. విజయ కుమా, ఎంపీడీవో శివశంకర్, జీఎస్టీ ఆఫీసర్ శివయ్య,యంగ్ ప్రొఫెషనల్ టీం సభ్యులు ఏ. చందన జ్యోతి, సి.వి.ఏ.పి.యు టీం సభ్యులు టి. శ్వేత, ఎం. స్వాతి, బి. విష్ణు ప్రియ, బి. లీల పాల్గొన్నారు. అలాగే బిస్మిల్లా ఆటో యూనియన్ నాయకులు బోదేశ,ఆటో యూనియన్ నాయకుడు చాంద్ భాషా (చాను), టు వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్ డీలర్లు, యజమానులు, ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పట్టణవ్యాప్తంగా ర్యాలీ సందర్భంగా ప్రజల్లో చైతన్యం నెలకొంది. జీఎస్టీ తగ్గింపుతో సాధారణ వాహనదారులకు ఆర్థికంగా ఉపశమనం కలగనుందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

మనస్సును హత్తుకునేలా "విధాత" చలనచిత్రం

విశాలాంధ్ర- మదనపల్లె : ప్రతి ప్రేక్షక హృదయాన్ని "విధాత" చిత్రం మనస్సును హత్తుకునే విధంగా ఉంటుందని ఏబిసి ప్రొడక్షన్స్ అధినేత, చిత్ర నిర్మాత, చిత్ర కథానాయకుడు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కిందన్నారు. ఇంటిల్లిపాది వీక్షించే కుటుంబ కథాచిత్రంగా చరిత్రలో నిలుస్తుందని, విధాత చిత్రం తో మదనపల్లె నటులకు చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెస్తుందన్నారు. సుమారు 50 మంది నటీనటుల అద్భుత ప్రతిభకు ఈ చిత్రం అద్దం పడుతుందన్నారు. మొదటిసారిగా మదనపల్లె నేపథ్యంలో చిత్ర నిర్మాణం జరుపుకోవడంతో పాటు, నిర్మాత, దర్శకులు, కథా రచయిత ఇక్కడి వారే కావడం ఈ చిత్రం విజయానికి దోహదపడుతుందన్నారు సినిమా ను థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ప్రేక్షకులు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

కల్తీ మద్యంతో ప్రాణాలకు ముప్పు

విశాలాంధ్ర- మదనపల్లె : కల్తీ మద్యం వల్ల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందనిమదనపల్లె నియోజకవర్గంలో గడప, గడపకు వెళ్ళి కల్తీ మద్యంపైన ప్రజలకు అవగాహన, మెడికల్ కాలేజీల పిపిపి విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ను మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ చేపట్టారు. గురువారం రామసముద్రం మండలంలో వైసిపి నాయకులతో సమావేశమైన నిసార్ అహ్మద్ మాట్లాడుతూ త్వరలో చేపట్టే రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలలో నాయకులు ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిట్స్‌లో ఘనంగా ఐఈఈఈ డే-2025 వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె : మిట్స్ లో ఐఈఈఈ డే-2025 వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ సి. సమీర్, చైర్మన్, ఐఈఈఈ కమ్యూనికేషన్ సొసైటీ, వైజాగ్ విభాగం వారు వర్చ్యువల్ ఆన్లైన్ ద్వారా పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో ప్రపంచవ్యాప్తంగా ఈ వేడుకలను నిర్వహిస్తారన్నారు. ఐఈఈఈ సభ్యత్వం ప్రాముఖ్యతను, విస్తారమైన వృత్తిపరమైన ప్రయోజనాలను అధ్యాపకులకు వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ సభ్యత్వం ద్వారా, విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, మెంటర్‌షిప్ అవకాశాలు మరియు పరిశోధన, ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం ఐఈఈఈ ఎక్స్‌ప్లోర్వ నరులను పొందవచ్చునన్నారు. ఈ సందర్భంగా పేపర్ ప్రెసెంటేషన్, పోస్టర్ ప్రెసెంటేషన్ పోటీలలో గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఈఈ కో - ఆర్డినేటర్ డాక్టర్ సి. కుమార్, పాల్గొన్నారు.

జీఎస్టీ వేడుకలలో ప్రధానికి ప్రశంస

విశాలాంధ్ర - పీలేరు: జీఎస్టీ వేడుకలలో ప్రధాని మోదీ కీ బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు.బి. చంద్రశేఖర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా అయన మాటలాడుతు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ చేతులమీదుగా కర్నూల్ లో జరిగిన జీఎస్టీ వేడుక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో చేపట్టిన శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా పీలేరు నుండి భాకరాపేట ఘాట్ రోడ్డు మీదుగా కాలూరు వరకు రూ.1100 కోట్లతో నాలుగు లైన్ల ఎన్ హెచ్ రోడ్డు ఏర్పాటు లో భాగంగా శంకుస్థాపన చేశారన్నారు. ఈ సందర్భంగా పీలేరు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మోడీ అభినందనలు తెలపడం జరిగిందన్నారు.

కారు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- మదనపల్లె : కారు ఢీకొని మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం రాత్రి మదనపల్లె మండలంలో జరిగింది. తాలూకా పోలీసుల కథనం మేరకు.. ...సిటిఎం రోడ్ ఆరోగ్యవరం, తురకపల్లి దర్గాలో రాత్రి ఉరుసు ఉత్సవం జరుగుతోంది. ఉరుసు ఉత్సవాన్ని తిలకించేందుకు స్థానికంగా ఉంటున్న గౌసియా(45) దర్గా దగ్గరికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా అటు వెళ్తున్న కారు వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితురాలిని కుటుంబ సభ్యులు వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోమటివానిచెరువుపై బివైఎస్ మరమ్మత్తులు

విశాలాంధ్ర-మదనపల్లె : ప్రజల ప్రాణా ఉంచుకుని, సంబంధిత అధికారులకులను, ప్రయాణ సమస్యలను దృష్టిలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడంతో కోమటివానిచెరువు కట్టపై రోడ్డు అధ్వాన్నంగా మారడాన్ని నిరసిస్తూ గురువారం బహుజన యువసేన నాయకులు రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టారు.? ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్ మాట్లాడుతూ దెబ్బతిన్న రోడ్డుపై ప్రయాణించడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు జిలాని భాష, రెడ్డిశేఖర్ రెడ్డి, హరికృష్ణ, వినయ్, ఆది, కర్ణ, లోకేష్, ఉదయ్, కుమార్, సాయికిరణ్, మనీష్, జగదీష్, సంతోష్, ఉమామహేశ్వర్, రాజేష్ పాల్గొన్నారు.

మదనపల్లి పట్టణంలో రోడ్లు మరమ్మతులు చేయండి

- పట్టణ పరిధిలో ఉన్న మునిసిపల్ ఆస్తులను కాపాడండి
- మున్సిపల్ ఖజానాకు జరుగుతున్న నష్టాన్ని ఆపండి సిపిఐ డిమాండ్
- రెసిడెన్షియల్ ఏరియాలో ప్రైవేట్ హాస్పిటల్స్‌ను తొలగించండి
- రెసిడెన్స్ ఏరియాలో ఉన్న హాస్పిటల్స్ వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి
- సిపిఐ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-మదనపల్లె: పట్టణంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి కృష్ణప్ప నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో రోడ్లు పూర్తిగా గుంతలమైపోయాయని వీటిని మరమ్మతు చేయాలని, చిత్తూరు బస్టాండ్ వద్ద చెంబకురు రోడ్డు చాలా ఇరుకుగా ఉందని, వాహనాలు, ప్రయాణికులు నానా కష్టాలు ఎదుర్కొంటున్నారని, ఈ రోడ్డుని చిత్తూరు బస్టాండ్ నుండి వెడల్పు చేయాలని, శ్రీకృష్ణ థియేటర్ ఎదురుగా తాళ్లవారి స్ట్రీట్ దగ్గర కాలవ దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు కాలువ పని పూర్తి చేయలేదని ఇలాంటి సమస్యలు మదనపల్లి పట్టణం వ్యాప్తంగా ఉన్నాయని,వాటిని వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ పరిధిలో ఉన్న కురవంక బహుద నది, కోమిటివాని చెరువు పూర్తిగా కబ్జాకు గురవుతుందని, పట్టణంలో ఉన్న మున్సిపల్ ఆస్తులు చాలావరకు ఇప్పటికే కబ్జా అయ్యాయని, వీటిని కబ్జాదారుల నుండి కాపాడాలన కోరారు. ఏడు నెలలుగా మునిసిపల్ గేట్లు టెండర్లు పెండింగ్‌లో ఉన్నాయని, టెండర్లు పెండింగ్ లో ఉండడం వల్ల మున్సిపల్ ఖజానాకు రోజువారి 48 వేల రూపాయలు, వారపు సంత వారానికి లక్ష రూపాయలు మునిసిపల్ ఖజానాకు ఆర్థిక నష్టం జరుగుతుందని అన్నారు. టెండర్లకు ముందుకు రాని కాంట్రాక్టర్లు అనధికారికంగా ఏ విధంగా డబ్బులు వసూలు చేస్తారని ప్రశ్నించారు.ఇదివరకే ఈ సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఈ సమస్య పరిష్కార దిశగా ఏ ఒక్క అధికారి కూడా చర్యలు తీసుకోలేదని ఆరోపణ చేశారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుల కొరత ఉండటం వల్ల పట్టణంలో చెత్త గుట్టల గుట్టలుగా పేరుపోతుందని, దీని కారణంగా ఉన్న వర్కర్ల పైన పని ఒత్తిడి పెరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా మునిసిపల్ కమిషనర్ గారు స్పందించి సమస్యను పరిష్కారం చేయాలని కోరారు.

మరుగున పడ్డ మరుగు

- సమస్యల వలయంలో దొడ్డిపల్లె ప్రభుత్వ పాఠశాల
- అక్కరకు రాని నాడు నేడు

విశాలాంధ్ర-రామసముద్రం: అదొక మారుమూల గ్రామం కర్ణాటక- ఆంధ్ర మధ్యలో ఉంది. ఎటు వెళ్లాలన్న కర్ణాటక భూభాగంలో వెళ్లి దొడ్డిపల్లి చేరాల్సిందే. గత ప్రభుత్వం నాడు - నేడు ద్వారా పాఠశాల అభివృద్ధికి నిధులు వెచ్చించింది. అవి అక్కర రాకుండా పోయాయి. విద్యార్థులు మరుగు వెళ్లాలంటే మరుగుకు వెళ్లాల్సిందే. మరుగుదొడ్లు

నిరుపయోగంగా మారాయి. వంటగది పూర్తి నిర్మాణం జరగక శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి ఏర్పడింది. పాఠశాలలో 34మంది విద్యార్థులు చదువుతుండగా ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండడం గమనార్హం. అధికారుల నిర్లక్ష్యమా లేక పాలకుల పాలన లోపమా అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణం విద్యార్థులకు మరుగుదొడ్లు ఉపయోగంలో తీసుకురావాలని, వంటగది నిర్మాణం చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

విశాలాంధ్ర-రామసముద్రం: మధ్యాహ్న భోజనాన్ని ఎంఈవో ఆంజనేయులు గురువారం తనిఖీ చేశారు. విశాలాంధ్రలో 'ఉడికి ఉడకని గుడ్డు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం పాఠశాలలో తనిఖీలు చేసి నివేదిక పంపించాలని ఎంఈవో ఆంజనేయులును ఆదేశించారు. కాగా గురువారం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. బియ్యం అందని పాఠశాల్లో తక్షణం అందే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు కోడిగుడ్లు, బియ్యం అందేలా చర్యలు చేపట్టారు. మండలంలో ఏ ప్రభుత్వ పాఠశాలలోనూ సమస్య రాకుండా చూస్తామని తెలిపారు.

నేడు రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: టిడిపి జమ్మలమడుగు నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక కడప రోడ్డులోని ఎన్డీఏ కూటమి కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కూటమి శ్రేణులు తెలిపారు. రక్తదానం ప్రాణదానం అన్న భావనతో ఈ కార్యక్రమానికి ఎన్డీఏ కూటమి శ్రేణులు శ్రీకారం చుట్టారు. రక్తదాతలు ఉదయం 9గంటలకు కార్యాలయం వద్దకు చేరుకోవాలని వారు కోరారు.

నేటి నుండి శిక్షణ

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: వీరపునాయుని పల్లె మండల పరిధిలోని గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఓఎస్ఆర్ పై నేడు, రేపు (శుక్ర, శనివారం) రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభాభవనంలో జరుగు శిక్షణకు సర్పంచులతోపాటు, సదరు యంత్రాంగం సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

రాష్ట్రస్థాయి పరీక్షల్లో సంబేపల్లి విద్యార్థులు

విశాలాంధ్ర-సంబేపల్లె: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వారధి ఫౌండేషన్ వారు ఆన్లైన్‌లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఆ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాల హెచ్ఎం సుంకర రామకృష్ణ తెలిపారు. డాక్టర్ మోహన్ కందా అధ్యక్షతన నిర్వహించబడుతున్న ప్రభుత్వేతర సంస్థ అయిన వారధి ఫౌండేషన్ వారు ప్రతి సంవత్సరం ఉన్నత పాఠశాలల విద్యార్థులకు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి వార్షిక పోటీలను నిర్వహించి నగదు బహుమతిని ప్రధానం చేస్తారని అన్నారు. సంబేపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన తరుణ్ కుమార్ గౌడ్, చిలకమ్మ, మౌనిక అను ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన 26 జిల్లాల నుండి అలాగే తెలంగాణకు చెందిన 31 జిల్లాల నుండి మొత్తం 57 టీములు ఈ ఆన్లైన్ వ్యాసరచన పరీక్షలలో పాల్గొన్నట్టు తెలిపారు. వెబ్ కెమెరా పర్యవేక్షణలో ఆన్లైన్ పరీక్షలు జరిగాయని అన్నారు. వీరు ఆన్లైన్ ద్వారా సమర్పించిన వ్యాసరచనలను వారధి ఫౌండేషన్ వారు మూల్యాంకనం జరిపి రెండు రోజులలో విజేతలను ప్రకటించి నగదు బహుమతిని ప్రదానం చేస్తారన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ కోడింగ్, ఆంగ్ల భాషపై శిక్షణ ఇస్తారన్నారు.

ప్రైవేటు హాస్పిటల్స్ తప్పక రిజిస్ట్రేషన్ చేయాలి

విశాలాంధ్ర-కడప: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు కడప పట్టణంలో నికృష్ణ డెంటల్, శ్రీసాయి నర్సింగ్ హెూమ్, శ్వేతా హాస్పిటల్, ఇమేజింగ్ డయాగ్నొస్టిక్ సెంటర్, శ్రీజ రెయిన్బో చిల్డ్రన్ హాస్పిటల్, తులంమ్మ హాస్పిటల్, పల్లా హాస్పిటల్, దీపక్ డెంటల్, శ్రీగణేష్ చెస్ట్ క్లినిక్, రవితేజ డయాగ్నొస్టిక్ సెంటర్స్ అయిన ప్రైవేటు ఆస్పత్రులను స్కానింగ్ సెంటర్లను తనిఖీ నిర్వహించడం జరిగినది. హాస్పిటల్స్ నందు ధరల పట్టికను ప్రదర్శించవలయునని, హాస్పిటల్‌లో ప్రజలకు మీరిచ్చే వైద్య సేవలపై వారికి వివరించాలని, రుసుము చెల్లించిన వారికి రసీదు ఇవ్వవలనని, ఓపి, ఐపి మొదలగు రికార్డ్స్ మెయింటెనెన్స్ చేయాలని, ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా చూసుకోవలయునని, తెలిపారు. స్కానింగ్ సెంటర్లలో, స్కానింగ్ నిర్వహించిన ప్రతి వారి యెక్క సమాచారమును ఫార్మ్-ఎఫ్ ద్వారా ఆన్లైన్‌లో అప్లోడ్ చేయవలయునని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై సమాచారం అందినచో పిసి ఎన్డిటి యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లు తప్పక రిజిస్ట్రేషన్ చేసుకోవలెనని, అనుమతులు లేకుండా ప్రైవేటు హాస్పిటల్స్ నడపకూడదని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు తెలియజేశారు. ఖాజా ఎపిడమాలజిస్ట్, కుమారి పాల్గొన్నారు.

సుందరయ్య కాలనీ మురికిని పట్టించుకోరా..

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: రంగసముద్రం మేజర్ పంచాయతీలో గల సుందరయ్య కాలనీ మురికిని పట్టించుకోరా కంపచెట్లను తొలగించాలని కాలనీలోని ప్రజలు మా దృష్టికి తీసుకురావడం జరిగినది అందులో భాగంగా ఈరోజు సుందరయ్యకాలనీ మొత్తం తిరిగి వారి పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగింది వారు మా దృష్టికి తీసుకువచ్చిన సమస్యను. తెలియజేస్తూ కాలనీలో మురికి నీరు పోయే దానికి డ్రైనేజీ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని. అలాగే రోడ్ల వెంట మొత్తం వీధుల వెంట కంపచెట్లు ఏర్పడి అనేక రకాలుగా వీటి వలన పాములు. తేళ్లు ఇళల్లోకి వస్తున్నాయని వెంటనే మురికి కాలువలు శుభ్రం చేసి డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని పూర్తిగా కంపచెట్లను తొలగించాలని వారి ఆవేదనను తెలియజేయడం జరిగినది. ఇండ్ల మధ్యలో నీరు నిలిచి దుర్వాసన చెంది కనీసం అన్నం తినేదానికి వాసనకు భరించలేకపోతున్నామని వీరి ఆవేదన.గ్రామపంచయతీ సెక్రటరీకి ఎన్నిసార్లు చెప్పినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆక్రోసం ఆవేదన . పంచాయతీ సెక్రెటరీ కనీసం వీధిలోకన్నెత్తి చూడటం లేదని స్థానికంగా ఉండవలసిన సెక్రటరీ 4 గంటల సమయం అయితే బస్సు ఎక్కి ఇంటికి వెళ్ళిపోతున్నారని కనీసం ఫోన్ ద్వారా స్పందన కరువు అవుతుందనిజిల్లా అధికారులు ఇప్పటికైనా రంగసముద్రం మేజర్ పంచాయతీకి పర్మినెంట్ సెక్రెటరీ వేసి అభివృద్ధి కొరకు పాటుపడాలని కాలనీవాసులువారి బాధను ఆవేదనను తెలియజేసినారువీరి సమస్యల పైన సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ద్వారా జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.వీరి సమస్యను పరిష్కరించే విధంగా చూపుతామని హామీ ఇవ్వడం జరిగినది.

కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రామాపురం: పేద వర్గాల పిల్లలకు వైద్య విద్యను చేరువ చేయాలని,వైద్య కళాశాలల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృఢ సంకల్పంతో ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలను చంద్రబాబు కార్పొరేట్ వారికి కట్టబెట్టేందుకు పిపిపి విధానం తీసుకు వచ్చారని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం రామాపురం మండలం రాచపల్లె గ్రామంలో నిర్వహించిన వైఎస్ఆర్ సిపి రచ్చబండ- కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైద్య కళాశాలలపై ప్రజాభిప్రాయాన్ని కోటి సంతకాల రూపంలో సేకరించి గవర్నర్ కు అందచేసి,ప్రయివేటకరణను అడ్డుకోవాలని వైఎస్ఆర్ సిపి అధినేత జగన్ కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు తన హయాంలో ఒక్క మెడికల్ కళాశాలను తీసుకురాలేకపోయారని, జగన్ ఐదేళ్లలో రెండేళ్లు కోవిడ్ తో గడచిపోయిననూ, మూడేళ్ళలో 17 మెడికల్ కళాశాలలను తీసుకు వచ్చారన్నారు. ఇందులో 5 వాటిని పూర్తి చేసి,మిగిలిన వాటిని వివిధ నిర్మాణ దశల్లో ఉంచారన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ గడికోట జనార్ధన్ రెడ్డి, సర్పంచ్ లు వెంకట రెడ్డి, అయోధ్యాపురం నాగభూషన్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, నాయకులు ఆదినారాయణ రెడ్డి వెంకట్రామ రాజు, వెంకట సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ లు గోపాల్ రెడ్డి,చంద్రా రెడ్డి, విశ్వనాథ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.